ప్రజాశక్తి

గురువారం 6 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పాంచ్ పటాకా

- మాగుంట ఘన విజయం
- 5వ సారి ఎంపీగా జయకేతనం
- 50,169 ఓట్ల మెజార్టీతో చెవిరెడ్డిపై గెలుపు
- చంద్రబాబును కలిసిన ఒంగోలు ఎంపీ

చంద్రబాబును కలిసిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి-జనసేన- బిజెపి కూటమి ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఘన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో వైసిపి అభ్యర్థి, ప్రత్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై 50,169 ఓట్ల మెజార్టీతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకున్నారు. మాగుంట కుటుంబంపై జిల్లా ప్రజలకు ఉన్న నమ్మకం, కూటమి నేతల కృషితో మాగుంట జయకేతనం ఎగురవేశారు.

అధికార వైసిపి టిక్కెట్ నిరాకరించటంతో చివరి నిమిషంలో తెలుగుదేశం పార్టీలో చేరి ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి చిరస్మరణీయ విజయాన్ని సాధించారు. పార్టీలో చేరిన నాటి నుంచి పటిష్టమైన ప్రణాళిక, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులతో కలసి ప్రచారంలో విస్తృతంగా పర్యటించారు. మాగుంట కుటుంబంపై ఉన్న జిల్లా ప్రజల నమ్మకం, మాగుంట శ్రీనివాసులు రెడ్డి సమస్యలపై స్పందించే విధానం, కూటమి మేనిఫెస్టోలోని అంశాలు మాగుంట విజయానికి బాసటగా నిలిచాయి.

జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు: మాగుంట

2024 సాధారణ ఎన్నికలలో తనను, సహచర అసెంబ్లీ అభ్యర్థులను ఆదరించి తెలుగుదేశం, జనసేన, బిజెపిలకు అఖండ విజయాన్ని అందించిన ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కత్జతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివద్ధి, ప్రజల సంక్షేమం కోసం టిడిపి జాతీయ ▶ 3లో

అంతర్మథనం

- వైసిపి ఘోర పరాజయానికి కారణాలనేకం..
- పాలనా వైఫల్యం..
- అభివృద్ధి.. జిల్లాల ఏర్పాటు..
- భూకుంభకోణాలు..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇద్దరు మంత్రులు.. ఎంపీ అభ్యర్థి.. మరో సీనియర్ నేత మాజీ మంత్రి.. ఇలా వైసిపి అగ్రనేతలందరూ ఓటమి పాలయ్యారు. మంత్రులపై పోటీ చేసిన తెలుగుదేశం అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలిచారు. ఒంగోలులో వచ్చిన మెజార్టీ కూడా మరో రికార్డుగా మారింది. ఉద్దండులు సైతం మధ్యలోనే కౌంటింగ్ కేంద్రాల నుంచి వెళ్లిపోయారు. లెక్కింపు ప్రక్రియ చివరి వరకూ నిలబడలేని పరిస్థితిలోకి నెట్టబడ్డారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్లమెంటుతో పాటు 10 అసెంబ్లీ స్థానాలు తెలుగుదేశం కైవశం చేసుకోగా బాపట్ల జిల్లాలోనూ అదే హవా సాగింది. ఎందుకు ఇలా జరిగింది? కారణాలు ఏమిటి? ఇంత ఘోర పరాజయం పొందామన్న దానిపై వైసిపి నేతలకే అంతుచిక్కడం లేదు. తీవ్ర అంతర్మథనంలోకి వెళ్లారు.

వైసిపి నేతలు అసలు జిల్లాలోనే కనిపించడం లేదు. అందరూ పట్టణాలకు వెళ్లిపోయారు. ఓటమి బాధను తట్టుకోలేకపోతున్నారు. 2019 వైసిపి గాలిలోనూ తెలుగుదేశం అభ్యర్థులు నలుగురు జిల్లాలో గెలిచారు. ఈ సారి వైసిపికి అలా కూడా లేదు. ఏదో తప్పి కన్నులొట్ట పోయినట్లుగా స్వల్పమెజార్టీతో ఇద్దరు మాత్రమే గెలిచారు. ఇంత ఘోర ఓటమికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని స్పష్టమైనా దానికితోడు ఇక్కడ సమన్వయ లోపాలు, రాజకీయ తప్పిదాలు, పాలనాపరమైన లోపాలుఉన్నాయి. అనేక అక్రమాలు, దౌర్జన్యాల వల్ల కొన్ని సామాజికవర్గాలు వైసిపికి దూరమయ్యాయి. ఫలితంగా 10 శాతం ఓటింగు ఒక్కసారిగా దూరమవడంతో వైసిపి దెబ్బతింది. ప్రధానంగా పాలనావైఫల్యం ఉంది. మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ జిల్లా సమస్యలపై దృష్టి పెట్టలేదు. సంక్షేమ పథకాలు తప్ప ఇంకేమీ అభివృద్ధి కూడా లేదు. ఐదేళ్లలో ఏం చేశామంటే ఏమీ కనిపించలేదు. ఇళ్ల స్థలాలు, జగనన్న ఇళ్ల పేరుతో ఇచ్చిన కాలనీలు కూడా ముందుకు సాగక ఓట్లు రాల్చలేదు. కేవలం బటన్ నొక్కితే ఖాతాల్లో పడే కార్యక్రమమే సాగింది. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సమస్యలపై చర్యలు లేవు. గుండ్లకమ్మ ప్రాజెక్టు తెగినా పట్టించుకోలేదు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారాలు ఇవ్వకుండా హడావుడిగా ఎన్నికల ముందు సిఎం జగన్ రిబ్బన్ కట్ చేశారు. జిల్లాకు కొత్తగా వచ్చిన ప్రాజెక్టు అంటే ఏమీ లేదు. రామాయపట్నం పోర్టు వస్తే అదీ పక్క జిల్లాలోకి పోయింది. ఏ సమస్యకూ పరిష్కారం దొరకలేదు. పాలన నిస్తేజంగా సాగింది. ముందుకు వచ్చిన ఏ సమస్యపైనా చర్చలేదు. నిర్ణయాలు లేవు. చర్యలూ లేవు. కొత్తగా చేపట్టిన సచివాలయవ్యవస్థ పార్టీకీ, యంత్రాంగానికీ మధ్య సమన్వయం లేకుండా చేసింది. స్థానిక సంస్థలకూ సంబంధం లేకుండా సాగింది. ఇక నిధుల సమస్య కూడా వెంటాడింది. కాంట్రాక్టర్లకు బిల్లులు లేక ఆర్థికంగా దివాళా తీశారు. వ్యాపార ▶ 2లో

బాపట్ల ఎంపీ స్థానంలో

అత్యధిక మెజార్టీతో విజయం

- టిడిపి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ 2 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు
- బాపట్ల లోక్‌సభ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇదే అత్యధికం
- 2019లో వైసిపి అభ్యర్థి నందిగం సురేష్‌కు 16 వేల మెజార్టీ

ఎంపీ కృష్ణప్రసాద్‌కు డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల లోక్‌సభ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి గతంలో ఎన్నడూ లేని రీతిలో ఎంపి స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి ఈ సారి టిడిపి అభ్యర్థులు మంచి మెజారిటీతో విజయం సాధించారు. బాపట్ల జిల్లా ఏర్పడిన అనంతరం మొదటిసారి జరిగిన ఈ ఎన్నికలో టిడిపి అభ్యర్థులు రికార్డు విజయాలను సొంతం చేసుకున్నారు. 2019 లో జరిగిన ఎన్నికల్లో బాపట్ల లోక్‌సభ స్థానం నుంచి వైసిపి అభ్యర్థి నందిగం సురేష్ 16వేల ఓట్ల మెజార్టీతో గెలవగా.. ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన తెన్నేటి కృష్ణ ప్రసాద్ వైసిపి అభ్యర్థి నందిగం సురేష్‌పై 2 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బాపట్ల లోక్‌సభ నియోజకవర్గం ఏర్పడిన పుటి నుంచి ఇదే అత్యధిక మెజారిటీ కావడం గమనార్హం.

ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసిపికి అనుకూల పవనాలు ఉన్న క్రమంలో నందిగం సురేష్ సునాయాస విజయం సాధించారు. ఆ తరువాత కాలంలో నియోజకవర్గం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. బాపట్ల పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి గురించి చేసిందేమీ లేదు. తాడేపల్లి ప్రాంతంలోనే ఉంటూ బాపట్లకు అప్పుడప్పుడూ మాత్రమే వచ్చే వారనే జనం చర్చించుకొనేవారు. ఈ ఎన్నికల్లో కూడా సర్వేలతో సంబంధం లేకుండా వైసిపి అధినేత జగన్ నందిగం సురేష్‌కు మరోసారి టిక్కెట్ ఇచ్చారు. వైసిపితో పాటు నందిగం సురేష్‌పై ఓటర్లలో ఉన్న వ్యతిరేకత టిడిపి అభ్యర్థి టి కృష్ణప్రసాద్‌కు కలిసి వచ్చింది. ఈ కారణంగా 2,08,031 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించారు.

1977 నుంచి బాపట్ల లోక్‌సభ నియోజకవర్గానికి ఎన్నికలు జరగ్గా పలువురు ప్రముఖులు ఇక్కడ నుంచి పోటీ చేసి గెలుపొందారు. బాపట్ల నుంచి మాజీ ముఖ్యమంత్రి ▶ 2లో

1977 నుంచి గెలిచిన ఎంపీ అభ్యర్థుల వివరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు
2024	తెన్నేటి కృష్ణప్రసాద్	టిడిపి	7,17,493
2019	నందిగం సురేష్	వైసిపి	5,98,257
2014	శ్రీరాం మాల్యాద్రి	టిడిపి	5,78,145
2009	పనబాక లక్ష్మి	కాంగ్రెస్	4,60,757
2004	దగ్గుబాటి పురంధేశ్వరి	కాంగ్రెస్	4,11,099
1999	డి.రామానాయుడు	టిడిపి	3,99,596
1998	నేదురుమల్లి జనార్ధనరెడ్డి	కాంగ్రెస్	3,16,788
1996	ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు	టిడిపి	2,76,064
1991	దగ్గుబాటి వెంకటేశ్వరరావు	టిడిపి	2,85,778
1989	సలగల బెంజిమన్	కాంగ్రెస్	3,64,008
1984	చిమటా సాంబు	టిడిపి	2,90,492
1980	పి అంకినీడు ప్రసాదరావు	కాంగ్రెస్ ఐ	2,58,116
1977	పి అంకినీడు ప్రసాదరావు	కాంగ్రెస్	2,53,438

బూచేపల్లి విజయబావుటా

- టిడిపి కూటమి హవాలోనూ
- దర్శిలో ఘనవిజయం

డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కూటమి ఊహించని విజయం చేసుకున్నా.. దర్శిలో మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సత్తా చాటారు. డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తండ్రి 2004లో కాంగ్రెస్ హవాలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది రాష్ట్రంలోనే చరిత్ర సష్టించారు. 2024లో కూడా టిడిపి కూటమి సునామీలో శివప్రసాద్‌రెడ్డి 2456 ఓట్లతో ఘన విజయం సాధించారు. మొదట్లో 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా శివప్రసాద్‌రెడ్డి మొదటగా గెలిచారు. తర్వాత 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయకుండా మద్ది శెట్టి వేణుగోపాల్‌కు మద్దతు ప్రకటించి అత్యధిక మెజార్టీకి గెలుపునకు దోహదం చేశారు. తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పని చేస్తూ 2024లో జనవరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా ప్రకటించి టికెట్ ఖరారు చేశారు. ఆయన మాతృమూర్తి బూచేపల్లి వెంకాయమ్మ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నారు. దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి బూచేపల్లి కుటుంబం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా బూచేపల్లి వెంకాయమ్మ కూడా సొంత నిధులతో అభివద్ధి పనులు చేశారు. బూచేపల్లి కుటుంబం చేసిన సేవా కార్యక్రమాలు వారికి విజయాన్ని తెచ్చి పెట్టాయి. కౌంటింగ్ రోజు రాత్రి 9 గంటల సమయంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి 1,01,849 ఓట్లు రాగా, గొట్టిపాటి లక్ష్మీకి 99,433 ఓట్లు వచ్చాయి. దీంతో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 2456 ఓట్లతో గెలిచినట్టుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించి డిక్లరేషన్ ఫారాన్ని బూచేపల్లికి అందజేశారు.

అంతర్మథనం

(మొదటిపేజీ తరువాయి)

రంగాల్లోనూ నిస్తేజం అలుముకుంది. ఇసుక వల్ల.. పెరిగిన ధరలు, రియల్ ఎస్టేట్, నిర్మాణరంగాలు కుదేలయ్యాయి. మద్యంపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం ఉంది. మద్యనిషేధం ప్రశ్నార్థకంగా మారింది. గంజాయి వచ్చేసింది. యువతకు ఉద్యోగాలు లేవు. ఇంజనీరింగ్ చదువుకొని గాలికి తిరుగుతున్నారు. వీళ్లంతా గంజాయికి బానిసలుగా మారారు. ఇదొక దందాగా మారింది. శాంతిభద్రతలపైనా ఆందోళన పెరిగింది. ఇక పట్టణాల్లో రెండేళ్లుగా భూ కుంభకోణాలు పెరిగాయి. ఎవరి భూమికీ రక్షణ లేదు. నకిలీలు వచ్చేశాయి. తెల్లారేసరికి కబ్జాలు జరిగాయి. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం పట్టణాల్లో ఇవి తీవ్ర ఆందోళనలు కలిగించాయి. వైసిపి నేతలే ఇందులో ఉన్నారు. సిట్ కూడా వేశారు. ఇసుక దందాలు, రేషన్ బియ్యం దందాలు, గ్రావెల్ దందాలు నడిచాయి. వీటిని పాలకపక్ష నేతలే నిర్వహించారు. ప్రశ్నించిన వారిపై కేసులు, దౌర్జన్యాలు పెరిగాయి. అన్ని స్థాయిల్లో వాటాలు నడిచాయి. దీంతో ఎమ్మెల్యేల పైనే తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. మళ్లీ టిక్కెట్ ఇస్తే ఓడిపోతారని తేలిపోయింది. చాలా మందిని పక్కన బెట్టేశారు. మళ్లీ ఆఖరులో నియోజకవర్గాలు మార్చి ఇచ్చారు. ఈ ప్రయోగం కూడా పనిచేయలేదు. గెలుపు కోసం ఎత్తుకున్న సామాజిక అస్త్రం పనిచేయలేదు. బెడిసికొట్టింది. సిఎం వద్ద కనీసం నోరువిప్పలేని స్థితిలో మంత్రులున్నారు. రాజకీయంగా పార్టీలో నేతల మధ్య అంతరాలు తీవ్రంగా ఉన్నాయి. బాలినేనిని మంత్రి పదవి నుంచి తప్పించాక పార్టీలో అయోమయం ఉందన్న వాతావరణం నడిచింది. నియోజకవర్గాల్లోనూ గ్రూపులు నడిచాయి. పార్టీ వేదికలపైనే బహిర్గతమయ్యాయి. నాయకత్వ లోపాలు ముందుకు వచ్చాయి. ఇక తెలుగుదేశం హామీలు పని చేశాయి. జిల్లా విభజన సరిగా లేదు. మార్కాపురం జిల్లా అంశం ఆ ప్రాంతంలో ప్రభావం చూపింది. సూపర్‌సిక్స్ పథకాలు క్లిక్ అయ్యాయి. వైసిపి మేనిఫెస్టోలో కొత్త అంశాలు లేవు. ఐదేళ్లలో ఖాతాల్లో పడుతున్నాయనే ప్రచారం తప్ప అభివృద్ధి ఏమీ లేదు. ఇదే తీవ్ర ప్రభావం చూపింది. రాజకీయంగా పొత్తులు, ఎత్తులు వైసిపిని దెబ్బతీశాయి. ఉద్యోగుల్లో తీవ్రమైన వ్యతిరేకత దెబ్బతీసింది. ప్రభుత్వ పనితీరుపై నోటి ప్రచారం తీవ్రంగా సాగింది. అసంతృప్తి తప్ప ఏమీ లేదు. అయితే వైసిపి నేతల తీరు.. అహంకారం.. దౌర్జన్యకరమైన ధోరణి నష్టం చేసింది. ప్రతిపక్షాలను కనీసం కూడా గౌరవించకుండా హేళన చేయడం కూడా జనంలో చర్చగా మారింది. అన్ని వర్గాల్లోనూ తీవ్రమైన వ్యతిరేకత ఉన్నట్లు ఫలితాలు స్పష్టం చేశాయి.

అత్యధిక మెజారిటీతో విజయం

(మొదటిపేజీ తరువాయి)

నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, ప్రముఖ సినీ నిర్మాత డి రామానాయుడు, భార్యాభర్తలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి, మాజీ కేంద్రమంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు ఇక్కడ నుంచి ఎంపీలుగా గెలిచారు. డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు అతితక్కువ ఓట్ల మెజార్టీ 1,097తో గెలిచారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు బాపట్ల నుంచి బిజెపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. పాములపాటి అంకినీడు ప్రసాదరావు తప్ప మరెవరూ రెండోసారి బాపట్ల నుంచి గెలువలేకపోయారు. బాపట్ల అభివృద్ధికి తన సొంతనిధులు ఖర్చు చేసిన రామానాయుడు ఈ తరువాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శ్రీరాం మాల్యాద్రి, సలగల బెంజిమన్‌లు రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. శ్రీరాం మాల్యాద్రి బాపట్ల నుంచి మూడుసార్లు పోటీ చేసి ఒక్కసారి గెలిచారు. బాపట్ల లోక్‌సభ నియోజకవర్గానికి 1977లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ నుంచి పి.అంకినీడు ప్రసాదరావు విజయం సాధించారు. 1980లో రెండోసారి పి.అంకినీడు ప్రసాదరావు గెలిచారు. 1984లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిమటా సాంబు ఎన్నికయ్యారు. 1989లో సలగల బెంజమిన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 1991లో డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నుంచి విజయం సాధించారు. 1996లో ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 1998లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేదురు మల్లి జనార్ధనరెడ్డి విజయం సాధించారు. 1999లో దగ్గుబాటి రామానాయుడు తెలుగుదేశం పార్టీ నుంచి పోటీచేసి గెలిచారు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన దగ్గుబాటి పురంధేశ్వరి విజయం సాధించారు. 2009 ఎన్నికల నాటికి బాపట్ల లోక్‌సభ స్థానం ఎస్సీలకు రిజర్వుడు నియోజకవర్గంగా మారింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పనబాక లక్ష్మి గెలుపొందారు. 2014 ఎన్నికల్లో శ్రీరాం మాల్యాద్రి తెలుగు దేశం పార్టీ నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి నందిగం సురేష్ గెలుపొందారు. 2024 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన తెన్నేటి కృష్ణప్రసాద్ విజయం సాధించారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు.
- బంగ్లారోడ్డు, భాష్యం స్కూల్ దగ్గర, అద్దంకి-523201
- #6/97&98, వార్డు నెం.6, ఎన్టీఆర్ విగ్రహం, నాయుడు వీధి, దోర్నాల బస్టాప్ వద్ద, మార్కాపురం. ఫోన్ : 9492934845
D.no:2-14-26, Near Chatrapati Sivaji Statue, Devi Theater Road, Kavali -524201, PH No: 9573111796

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. **25-06-2024** ఉ॥ **10-00** గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు **1125.42** గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు D.No:37-1-175(2), Opp: CHUNDURI PETROL BUNK, Aadanki Bus Stand, Ongole, AP-523001 నందు వేలం వేయ బడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

KANAKADURGA FINANCE LIMITED
D.No:37-1-175(2), Opp: CHUNDURI PETROL BUNK, Aadanki Bus Stand, Ongole , AP- 523001 CONTACT PERSON, AREA MANAGER, SIVA PRASAD-87124 44616

దావా సమన్లు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S : 245/2023

Between:-
షేక్ సిలార్ సాహెబ్ .... వాది
V/s
రావి క్రింది వెంకట సుజాత ...... ప్రతివాది
To
రావిక్రింది వెంకట సుజాత
W/o సాంబశివరావు ,చెరువు బజారు కారంచేడు
(Parchuru DMC)

పై నెంబరు దావాలోని దావాసమన్లను మీకు ఎన్నిసార్లు పంపిననుగా జారీ కానందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా ది: 20-06-2024 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టునందు ది:20-06-2024 న ఉదయం గం. 10:30 ని.లకుహాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
వాది తరుపు న్యాయవాది, పర్చూరు
సెల్ నెం:**9440638201**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ఒంగోలు

EP NO.72/2023

ఇన్

OS NO : 587/2014

మధ్యలో :
రేవూరి పూర్ణచంద్రరావు ...డి.హెచ్.ఆర్/వాది
మరియు
చలువాది వెంకట సుబ్బారావు.....జె.డి.ఆర్/ప్రతివాది

To :
జె.డి.ఆర్ :
చలువాది వెంకట సుబ్బారావు,
తండ్రి సత్యనారాయణ, వయస్సు 69 సం?లు,
నివాసం – శ్రీ గోల్డెన్ ఎన్ క్లేవ్ అపార్టుమెంట్,
ఫ్లాటు నెం.301, థర్డ్ ఫ్లోర్, మంగమూరు రోడ్డు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి. 72/2023లో జె.డి.ఆర్ అయిన మీకు కోర్టుద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సమను నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై తెలిపిన ఇ.పి.నెం.72/2023 యొక్క తదుపరి వాయిదా తేది 19.06.2024న వున్నందున ఆ రోజు ఉదయం గం.10:30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవ లయును. లేనియెడల పై తెలిపిన ఇ.పి.నెం. 72/2023 మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది 19-06-2024,
ఉదయం: 10:30 ని.లకు.

ఇట్లు
దవళగిరి కోటేశ్వరరావు
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
శ్రీ జ్యోతి స్వరూప కాంప్లెక్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్: **9652242107.**

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P.No.7/2017
O.S.No.244/2013

కొత్తపల్లి శివన్నారాయణ ...Decree Holder
వర్సెస్
వేమూరి రాజేష్ . .. Judgement Debtor

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ వేమూరి రాజేష్ తాలూకు అటాచ్ మెంట్ అయిన క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని తేది:27-06-2024 పై తెలిపిన 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఉదయం 10:30 గం.లకు కోర్టు వారు వేలం నిర్వహించెదరు. కావున కొనుగోలు చేయదలచిన వారు వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొని సదరు ఆస్థిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా – ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్– ఒంగోలు పట్టణం – పత్తివారి వీధి – 3వ వార్డు – 5వ బ్లాకు – టౌన్ సర్వే నెం. 167 – డోర్. నెం. 18-1-20 – ఎస్.సి. నెం.141, 13526– గ్రౌండ్ ఫ్లోరు – ఫస్ట్ ఫ్లోరు – 1224 చ.అ. లేదా 17 గదులు లేదా 136 చ.గ. లేదా 114.24 చ.మీ – కట్టుబడి విస్తీర్ణం 1183 చ.అ. గ్రౌండు ఫ్లోరు – 396 చ.అ. ఫస్ట్ ఫ్లోరు ఈ క్రింది హద్దులలో :
తూర్పు : ప్రత్తివారి బజారు – ఈ దిశ 12 అ.లు
దక్షిణం : ఈ ఆస్థికి మరియు బల్స మహాలక్ష్మమ్మ ఆస్థికి మధ్య గల ఉమ్మడి గోడ ఈ దిశ 102 అ.
పడమర : ఉమ్మడి వరసందు ఈ దిశ 12 అ
ఉత్తరం : ఈ ఆస్థికి మరియు అద్దేపల్లి సుబ్బారావు ఆస్థికి మధ్యగల ఉమ్మడి గోడ ఈ దిశ 102 అ.
డిహెచ్‌ఆర్ విలువ – రూ.50,00,000/–
అమీనా విలువ – రూ.85,00,000/–
మార్కెట్ విలువ – రూ 52,39,340/–
వేలం తేది : 27.06.2024
ఎఫ్. హెచ్. తేది : 04.07.2024
(బై కోర్ట్ ఆర్డర్)

ఒంగోలు.
తేది : 05-06-2024 ఇట్లు
పంగులూరి గోవిందయ్య
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాది
ఒంగోలు

టెండరు ప్రకటన

గ్రామ పంచాయితీ కార్యాలయము - రామకృష్ణాపురం

చీరాల మండలం, బాపట్ల జిల్లా.

ఆర్.ఓ.సి. నెం.5/2024 **తేది. 05-06-2024**

బాపట్ల జిల్లా, చీరాల మండలం, రామకృష్ణాపురం గ్రామ పంచాయితీకి 2024–25 సం.నకు ఈ క్రింది తెలిపిన సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు మరియు సామాన్లు సప్లై చేయుటకు తేది. 12-06-2024 మధ్యాహ్నం గం. 1.00ల వరకు స్వీకరించబడును. గ్రామ కార్యదర్శి గారిచే మరియు వారి అనుమతి పొందినవారిచే గ్రామ పంచాయితీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం. 2-00లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును, టెండర్ దారులు టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్ షెడ్యూలు జతపరచవలెను. బెండర్లలో పాల్గొను మనుష్యులు గ్రామ పంచాయితీ పరిధిలో వారు మాత్రమే అయి వుండవలెను. సకాలంలో దాని టెండర్లు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగతా వివరముల కొరకు ఆఫీస్ పని సమయములలో తెలుసుకొనవలెను.

వ.నెం.	టెండర్ వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	తేది. 01-07-2024 నుండి తేది.30-06-2025 వరకు టెండర్ పద్ధతిపై స్వీపర్లుగా 14 మంది సరఫరా చేయుటకు	1400/-
2.	తేది. 01-07-2024 నుండి తేది 30-06-2025 వరకు టెండర్ పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
3.	తేది. 01-07-2024 నుండి తేది 30-06-2025 వరకు టెండర్ పద్ధతిపై వీధి దీపములను రిపేరు చేయుటకు ఎలక్ట్రీషియన్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
4.	తేది. 01-07-2024 నుండి తేది. 30-06-2025 వరకు టెండర్ పద్ధతిపై పారిశుద్ధ్య పనులు చేయించుటకు శానిటరీ మేస్త్రీలను ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
5.	తేది. 01-07-2024 నుండి తేది 30-06-2025 వరకు టెండర్ పద్ధతిపై లైసెన్స్ కలిగిన ట్రాక్టర్ డ్రైవర్ గా ఒక్కరిని సరఫరా చేయుటకు	100/-
6.	తేది. 01-07-2024 నుండి తేది.30-06-2025 వరకు టెండర్ పద్ధతిపై గ్రామ పంచాయితీ నందు ఇంటిపన్నులు వసూలు చేయుటకు బిల్ కలెక్టర్ ఒక్కరు సరఫరా చేయుటకు	100/-
7.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుటకు .	500/-
8.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు పి.డబ్ల్యు, యస్, సామాన్లు, విడిభాగములు సప్లై చేయుటకు	500/-
9.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బందికి అవసరమగు దుస్తులు, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు వగైరాలు సప్లై చేయుటకు	500/-
10.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామాన్లు సప్లై చేయుటకు	200/-
11.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామాన్లు, విడిభాగములు కొత్త యల్.ఇ.డి., సెట్లు వగైరాలు సప్లై చేయుటకు	500/-

నిబంధనలు :

1. పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితీ అధికారి, బాపట్ల జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోనికి వచ్చును. జిల్లా పంచాయితీ అధికారి అమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2. ఏ కారణము చేతనైనా టెండర్లు రద్దు పరుచుటకు అమలుపరుచుటకు పంచాయితీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు.
3. ధరావత్తు వాపసు చేయుటలో ఏలాంటి వడ్డీ చెల్లించబడదు.
4. బిల్లు జాప్యంలో కూడా ఏలాంటి వడ్డీ చెల్లించబడదు.

యం.కిరణ్ కుమార్
పంచాయితీ కార్యదర్శి, రామకృష్ణాపురం
చీరాల (మం), బాపట్ల జిల్లా..

టెండర్ ప్రకటన

గ్రామ పంచాయితీ కార్యాలయము - జమ్ములపాలెం

టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:04/2024 **తేది :30-05-2024**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామ పంచాయతీ నందు 2024 – 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. జమ్ములపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 20-06-2024 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు జమ్ములపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ.100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	2	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
4.	బిల్ కలెక్టర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు :

1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **యు.అరుణకుమారి,**పంచాయితీ కార్యదర్శి,
జమ్ములపాలెం గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

పూజలు చేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి

భైరవకోనలో ఎమ్మెల్యే ఉగ్ర పూజలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

ప్రముఖ శైవక్షేత్రం భైరవకోనలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. త్రిముఖ దుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుడు, శివ లింగాలను దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో విజయం సాధించడంతో భైరవకోన వచ్చి మొక్కు తీర్చుకున్నారు. ఆనంతరం మొక్కలు నాటారు. ఎమ్మెల్యే కుమారుడు ముక్కు జయసింహారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వారి వెంట పలువురు మండల టిడిపి నాయకులు ఉన్నారు.

'అలగాని'కి నీట్‌లో ర్యాంకు

ప్రజాశక్తి-మార్కాపురం

నీట్ పరీక్షలో మార్కాపురం పట్టణానికి చెందిన విద్యార్థి అలగాని వాసుదేవ్ చిన్న అల్లు అరవింద్ గౌడ్ ర్యాంకు సాధించాడు. గత నెల 5వ తేదీన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 14,850వ ర్యాంక్ సాధించాడు. అదే విధంగా ఓబిసి కోటాలో 6,251వ ర్యాంకు వచ్చింది. గతంలో మార్కాపురం సమీపంలోని 'జవహర్ నవోదయ విద్యాలయం-2లో ఇంటర్మీడియట్ వరకు చదివారు. నీట్ ఫలితాలు ఈ నెల 4వ తేదీన విడుదల చేశారు. ఈ ఫలితాలలో 'అలగాని'కి ఎంబిబిఎస్ సీటు దక్కింది. ఎంబిబిఎస్ సీటు సాధించిన 'అలగాని వాసుదేవ్ చిన్న అల్లు అరవింద్‌గౌడ్'ను నవోదయ విద్యాలయం-2 కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

స్వామిని అభినందిస్తున్న దావగూడూరు మాజీ సర్పంచి

ఎమ్మెల్యే స్వామికి అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి ఎమ్ఎల్‌ఎ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి భారీ మెజారిటీతో విజేత అవడంతో పలు గ్రామాల నుంచి సర్పంచులు, మాజీ సర్పంచులు తూర్పునాయుడు పాలెంలోని ఎమ్ఎల్‌ఎ నివాసంలో కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. జరుగుమల్లి మండలంలోని దావగూడూరు గ్రామ మాజీ సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్రం, శ్రీ ప్రసన్న చెన్న కేశవ స్వామి దేవాలయ మాజీ చైర్మెన్ బత్తిన బ్రహ్మయ్య, టిడిపి నాయకులు దామచర్ల శ్రీను కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఎమ్ఎల్‌ఎ స్వామికి అభినందనలు తెలిపిన వారిలో బళ్లమూడి సతీష్, కొరిమెళ్ల శ్రీనివాసరావు, దామచర్ల రామారావు, పోతినేని అనిల్ వున్నారు.

వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల శాఖా గ్రంథాలయంలో బుధవారం గ్రంథపాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను నిర్వహించారు. విద్యార్థులతో పుస్తకాలు చదివించారు. కథలు చెప్పించారు. వివిధ రకాలైన పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలో మొదటి బహుమతి జి శరణ్య, రెండో బహుమతి ఎం సుప్రియ, మూడో బహుమతి ఎస్ డేవిడ్ సాధించారు. చదరంగం పోటీలో మొదటి బహుమతి ఎస్ వెంకట శివ, రెండో బహుమతి ఎల్ లోహిత్, మూడో బహుమతి ఎం హర్షద్ గెలుపొందారు. కథల పోటీలో మొదటి బహుమతి వి భవిత్ కుమార్, రెండో బహుమతి జి శరణ్య, మూడో బహుమతి ఎస్ నాగమణి, వ్యాసరచన పోటీలు మొదటి బహుమతి వీ లిఖిత, రెండో బహుమతి మీ భవిత్ కుమార్, మూడో బహుమతి ఎం గాయత్రి, డాన్స్ పోటీలలో మొదటి బహుమతి నాగమణి, గ్రూప్ రెండో బహుమతి మహేష్, గ్రూప్ మూడో బహుమతి భవిత కుమార్‌లకు వేసవి శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు బహుమతులు అందజేస్తారన్నారు. ప్యాకల్టీలు జె శ్రీనివాస్, వి శేసిరెడ్డి, ఆదిలక్ష్మి వ్యవహరించారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-పెద్దారవీడు

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన మండలంలోని గొబ్బూరు గ్రామ సమీపంలో 565 జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. ఈ ప్రమాదంలో యర్రగొండపాలెం మండలం చెన్నరాయునిపల్లె గ్రామానికి చెందిన మేకల బ్రహ్మయ్య(22), పోరేటి వెలుగొండయ్య(20)లు మృతి చెందారు. వివరాల ప్రకారం.. యర్రగొండపాలెం మండలం చెన్నరాయునిపల్లె గ్రామం నుంచి మార్కాపురంలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు వచ్చి తిరిగి స్వగ్రామమైన చెన్నరాయునిపల్లె గ్రామానికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలోని మండలంలోని గొబ్బూరు గ్రామం సమీపంలోని జాతీయ రహదారిపై బొలెరో వాహనం వెనుక వెళ్తుండగా బొలెరో వాహనం ఒక్కసారిగా స్లో కావడంతో అదుపు తప్పిన మోటార్ సైకిల్ బొలెరో వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మేకల బ్రహ్మయ్య సమీపంలోని పొలాల్లో పడి అక్కడికక్కడే మృతి చెందారు. పోరేటి వెలుగొండయ్య కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా 108 వాహనంలో మార్కాపురం జిల్లా వైద్యశాలకు తీసుకొచ్చి వైద్యసేవలు అందిస్తుండగా మృతి చెందారు.

మృతిచెందిన బ్రహ్మయ్య, వెలుగొండయ్య

వైపాలెం మండలంలో

టిడిపికి 864 ఓట్ల మెజార్టీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో యర్రగొండపాలెం మండలంలో టిడిపికి 864 ఓట్ల మెజార్టీ వచ్చింది. టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుకు 20,878 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు 20,014 ఓట్లు వచ్చాయి. గ్రామాల వారీగా అమానుగుడిపాడు పంచాయతీలో టిడిపికి 1,917, వైసిపికి 1,204 ఓట్లు వచ్చాయి. కాగా టిడిపికి 713 మెజార్టీ దక్కింది. అయ్యంబొట్లపల్లిలో టిడిపికి 492, వైసిపికి 374 కాగా టిడిపికి 118 మెజార్టీ దక్కింది. భట్టువానిపల్లిలో టిడిపికి 91, వైసిపికి 156 కాగా వైసిపికి 66 మెజార్టీ దక్కింది. బోయలపల్లిలో టిడిపి 919, వైసిపి 431 కాగా టిడిపికి 488 మెజార్టీ దక్కింది. చెన్నరాయునిపల్లిలో టిడిపి 498, వైసిపి 485 కాగా టిడిపికి 13 మెజార్టీ దక్కింది. గంగపాలెంలో టిడిపి 715, వైసిపి 516 కాగా టిడిపి 199 మెజార్టీ దక్కింది. గంగుపల్లిలో టిడిపి 502, వైసిపి 409 కాగా టిడిపి 93 మెజార్టీ దక్కింది. గంజివారిపల్లిలో టిడిపి 325, వైసిపి 858 కాగా వైసిపి 533 మెజార్టీ దక్కింది. గోళ్లవిడిపిలో టిడిపి 675, వైసిపి 843 కాగా వైసిపి 168 మెజార్టీ దక్కింది. గురిజేపల్లిలో టిడిపి 834, వైసిపి 999 కాగా వైసిపి 165 మెజార్టీ దక్కింది. గుర్రపుశాలలో టిడిపి 721, వైసిపి 629 కాగా టిడిపి 92 మెజార్టీ దక్కింది. కాశికుంట తండా టిడిపి 286, వైసిపి 282 కాగా టిడిపి 4 మెజార్టీ దక్కింది. కొలుకుల టిడిపి 807, వైసిపి 1011 కాగా వైసిపి 204 మెజార్టీ దక్కింది. మొగుళ్లపల్లి టిడిపి 583, వైసిపి 513 కాగా టిడిపి 70 మెజార్టీ దక్కింది. మురారిపల్లి టిడిపి 524, వైసిపి 733 కాగా వైసిపి 209 మెజార్టీ దక్కింది. నరసాయిపాలెం టిడిపి 500, వైసిపి 444 కాగా టిడిపి 56 మెజార్టీ దక్కింది. పాలుట్ల టిడిపి 406, వైసిపి 399 కాగా టిడిపి 7 మెజార్టీ దక్కింది. శాంతి నగర్ టిడిపి 41, వైసిపి 241 కాగా వైసిపి 200 మెజార్టీ దక్కింది. సర్వాయిపాలెం టిడిపి 272, వైసిపి 248 కాగా టిడిపి 24 మెజార్టీ దక్కింది. తమ్మడపల్లి టిడిపి 632, వైసిపి 605 కాగా టిడిపి 27 మెజార్టీ దక్కింది. వాదంపల్లి టిడిపి 554, వైసిపి 656 కాగా వైసిపి 102 మెజార్టీ దక్కింది. వీరభద్రాపురం టిడిపి 1580, వైసిపి 1489 కాగా టిడిపి 91 మెజార్టీ దక్కింది. వీరాయిపాలెం టిడిపి 325, వైసిపి 188 కాగా టిడిపి 137 మెజార్టీ దక్కింది. వేగినాటి కోటయ్య నగర్ టిడిపి 215, వైసిపి 237 కాగా వైసిపి 22 మెజార్టీ దక్కింది. వెంకటాద్రిపాలెం టిడిపి 702, వైసిపి 352 కాగా టిడిపి 350 మెజార్టీ దక్కింది. యర్రగొండపాలెం టిడిపి 5,762, వైసిపి 5,712 కాగా టిడిపి 50 చొప్పున మొత్తం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో టిడిపికి మెజార్టీ వచ్చిన మండలంగా యర్రగొండపాలెం నిలిచింది.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బాలాజీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పర్యావరణాన్ని పెంపొందించుకునేందుకు అలాగే స్వచ్ఛమైన గాలిని, ప్రకృతిని ఆస్వాదించేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ మొక్కలను నాటాలని అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక కోర్టు భవనాల సముదాయ ఆవరణంలో ఆయన మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ బాలు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూపని కాశయ్య, కార్యదర్శి యద్దనపూడి అనిల్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ రేంజర్ రామిరెడ్డి

మొక్కలు నాటుతున్న న్యాయమూర్తి ఎం బాలాజీ

కనిగిరి: ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను కనిగిరి పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. పర్యావరణం కోసం మొక్కలు నాటాలని కనిగిరి అటవీశాఖ రేంజర్ కే రామిరెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ రక్షణకు చెట్లు తోడ్పడతాయని అన్నారు. అడవులను రక్షించడంలో ప్రజలు కృషి చేస్తే ఆ చెట్లే మనకు ప్రాణవాయువుని ఇవ్వడంతో పాటు ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ తులసీరామ్, పిసిపల్లి డిఆర్‌ఓ రెడ్యానాయక్, సిబ్బంది నరసింహ, బషీర్, నాగయ్య, కేశవ, జిలానీ, సత్యం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

గొబ్బూరు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం చెన్నారాయునిపల్లె గ్రామానికి చెందిన మేకల బ్రహ్మయ్య(25), పోరేటి వెలుగొండయ్య(27) అనే ఇరువురు పెద్దారవీడు మండలం గొబ్బూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. విషయం తెలుసుకున్న టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మార్కాపురంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న భౌతికకాయాలను సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరపున వారికి అండగా ఉంటామని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో శిశువు మృతదేహం

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడులోని అట్లపల్లి మంచినీటి చెరువులో శిశువు మృతదేహం బుధవారం లభ్యమైంది. కురిచేడుతో పాటు మండలంలోని 10 గ్రామాలకు మంచినీటిని సరఫరా చేసే చెరువులో అప్పుడే పుట్టిన పసికందు మృతదేహం ఉండటం చూపరులను కలిచివేసింది. శిశువును బ్రతికుండగానే చెరువులో పడవేశారో లేక చనిపోయిన తరువాత పడవేశారో తెలియడం లేదని ప్రజలు పేర్కొన్నారు.

టిడిపి ఓటమిని జీర్ణించుకోలేక కార్యకర్త మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఓటమిపాలు కావడంతో తీవ్ర మనస్తాపానికి చెందిన మండలంలోని రామచంద్రకోట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త దర్శనం దేవయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. టిడిపి కార్యకర్త మృతి చెందిన వార్త తెలుసుకున్న ఎరిక్షన్‌బాబు హుటాహుటిన అక్కడకు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

పాంచ్ పటాకా

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బిజెపి జాతీయ నాయకులు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేశారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో రాత్రింబవళ్ళు పాల్గొని తమను ఆదరించి, విశేష కషి చేసి తనకు, సహచర అసెంబ్లీ అభ్యర్థులకు, ఉద్యోగులకు కతజ్ఞతలు తెలియజేశారు.

మాగుంట రాఘవరెడ్డి కృతజ్ఞతలు

కూటమి విజయానికి అఖండ విజయాన్ని చేకూర్చిన ఒంగోలు పార్లమెంట్ ఓటర్లకు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు, యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

చంద్రబాబును కలిసిన మాగుంట

ఒంగోలు కలెక్టరేట్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తాడేపల్లిలో హిందూపూర్ ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట నిఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కూటమి ప్రభంజనం సృష్టించిన సందర్భంగా బాలకృష్ణ, మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇరువురు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

నరేంద్ర వర్మను అభినందిస్తున్న నాయకులు

టిడిపి కార్యకర్తల కోలాహలం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తల కోలాహలం నెలకొంది. ఎంఎల్ఎ వేగేశన నరేంద్రవర్మను అభినందించేందుకు నియోజకవర్గం నలు మూలల నుండి విచ్చేసిన వేలాది మంది కార్యకర్తలతో కోలాహలం నెలకొంది. తమ ప్రియతమ నేతను ఆప్యాయంగా పలకరించేందుకు బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, బాపట్ల రూరల్ గ్రామాల నుండి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. తొలిసారి ఎంఎల్ఎగా ఎన్నికైన నరేంద్రవర్మను పలువురు నాయకులు అభినందించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖరబాబు, ఎన్నికల జిల్లా పరిశీలకులు బాచిన చెంచుగరటయ్య, మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధనరెడ్డి, న్యాయవాది కళ్ళం హరినాథరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు, కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాలరెడ్డి, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల టిడిపి కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నక్క ఆనందబాబు

టిడిపి కార్యకర్తల విజయోత్సవం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని జువ్వలపాలెంలో వేములపల్లి రవి కిరణ్ అతిథి గృహం వద్ద ఎంఎల్ఎ నక్క ఆనందబాబు చేత కేక్ కట్ చేపించి టిడిపి, జనసేన నాయకులు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ 4న వచ్చిన ఫలితాలు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతాయని అన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రజానీకం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పడిన ఇబ్బందులు, కష్టాలు అన్నిటికీ బ్యాలెట్ ద్వారా ప్రజలు ఇచ్చిన తీర్పుతో విముక్తి లభించిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి లాంటి సైకో నియంత అధికారం చూసుకుని విర్రవీగే వ్యక్తులకు ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పని అన్నారు. 2019ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి 151సీట్లు ఇస్తే వైసిపి నాయకులు, కార్యకర్తలు చేసిన అరాచకాలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు నిద్రలేని రాత్రులు గడిపారని అన్నారు. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. టిడిపి నాయకులతోపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెట్టారని అన్నారు. లాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్థులకు రక్షణ లేకుండా చేసేందుకు కుట్రలు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క రోడ్డు వేసిన పాపానపోలేదని అన్నారు. రాష్ట్రంలో కంపెనీలు రాకుండా చేశారని అన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని అన్నారు. ఇలాంటి అనేక కారణాలతో ప్రజలు విసిగి పోయారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇలాంటి అరాచకత్వం ఎప్పుడు చూడలేదని అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి 164 సీట్లు ఇచ్చిన ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం అందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు వేములపల్లి రవికిరణ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూధన ప్రసాద్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఇక స్వర్ణయుగం

◆ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన ◆ కిక్కిరిసిన ఏలూరి క్యాంపు కార్యాలయం ◆ పూలమాలలతో ఏలూరికి సత్కారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్రానికి చంద్రబాబు పాలనలో స్వర్ణ యుగం రానుందని పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో కనీ విని ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో విజయం సాధించడంతో టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావును పూలమాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ప్రజలందరి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణగా టిడిపి ప్రభుత్వం పాలన కొన సాగుతుందని అన్నారు. రైతాంగ శ్రేయస్సే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన సాగిస్తామని అన్నారు. ఇంతటి ఘన విజయాన్ని, భారీ మెజారిటీని అందించిన నియోజకవర్గం ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు. ఈ విజయం ప్రజలందరి విజయంగా అభివర్ణించారు.

కిక్కిరిసిన క్యాంపు కార్యాలయం

ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు అభినందనలు తెలుడానికి విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఏలూరి క్యాంపు కార్యాలయం కిక్కిరిసింది. జన సందోహంతో క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణం సంతరించుకుంది. ఎంఎల్ఎ ఏలూరికి శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. నియోజకవర్గం నలు మూలల నుంచి

ఏలూరిని సత్కరిస్తున్న కార్యకర్తలు, నాయకులు

ప్రజలు, కార్యకర్తలు, నాయకులు వేలాదిగా క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి పూల మాలలు, బొకేలు, శాలువాలతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన ఏలూరిని ఘనంగా సత్కరించారు. నేతలు స్వీట్లు పంచిపెట్టి తమ ఆనందాన్ని చాటుకున్నారు.

నినాదాలతో మారుమ్రోగిన కార్యాలయం

నియోజకవర్గానికి చెందిన వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సాంబన్న నాయకత్వం వర్ధిల్లాలి, జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఏలూరి క్యాంప్ కార్యాలయం నినాదాలతో దద్దరిల్లింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు విజయం సాధించడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. స్వీట్లు పంచుతూ టపాసులు కాల్చి అన్నదానం నిర్వహించారు.

'అనగాని'కి ఘన సత్కారం

● టిడిపి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు ● ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన శివప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి, అందరివాడుగా పేరు పొందిన ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ 2024 ఎన్నికల్లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. గతంలో 2014 ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి, వైసిపి అభ్యర్థి మోపిదేవి వెంకట రమణ రావుపై 13355 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో పరుగు పెట్టించారు. ఆ తరువాత 2019 ఎన్నికల్లో రెండోసారి కూడా వైసిపి అభ్యర్థి మోపిదేవి వెంకట రమణరావుపై 11555 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి సృష్టించిన సునామీలో సైతం సునాయాసంగా సత్యప్రసాద్ విజయం సాధించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో టిడిపి ముఖ్య నేతగా పేరు పొందారు. ప్రస్తుతం 2024 సార్వత్రిక ఎన్నికల్లో రేపల్లె వైసీపీ అభ్యర్థిగా మోపిదేవి వెంకట రమణ రావుకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీటు ఇవ్వలేదు. గౌడ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ ఈవూరి గణేష్‌ను వైసిపి బరిలోనికి దింపింది. మోపిదేవి వెంకట రమణారావు వరుసగా రెండుసార్లు ఓటమి చెందడంతో ఎలాగైనా ఈసారి రేపల్లెలో వైసీపీ జెండా ఎగురువేయాలనే లక్ష్యంతో వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. ఎంఎల్ఎ అనగాని సత్య ప్రసాద్ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ ఈవూరి గణేష్‌ను పోటీలో నిలిపారు. గౌడ సామాజికవర్గంలో ఓట్లను చీల్చినట్లయితే వైసీపీకి విజయం వరిస్తుందనే అంచనాలతో అభ్యర్థిని మార్చారు. అయితే నిన్నటి టిడిపి సునామీలో అభివృద్ధికి ఆద్యుడుగా పేరొందిన అనగాని సత్యప్రసాద్ ముందు డాక్టర్ గణేష్ నిలువ లేక పోయారు. 2024

ఎంఎల్ఎ సోదరుడు అనగాని శివప్రసాద్ సత్కరిస్తున్న నేతలు

ఎన్నికల్లో మూడోసారి ఎంఎల్ఎగా అనగాని సత్యప్రసాద్ 40018 ఓట్ల మెజారిటీతో డాక్టర్ గణేష్‌పై భారీ విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. ఎంఎల్ఎ అనగాని గెలుపుతో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తమ అభిమాన నాయకుడు గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేశారు. మరికొందరు బైకులపై ర్యాలీలు నిర్వహించారు. ఇంకొందరు బాణాసంచా కాల్చి విజయ సంకేతం తెలిపారు.

ప్రజలకు కృతజ్ఞతలు : అనగాని శివప్రసాద్

సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అనగాని సత్యప్రసాద్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ సోదరుడు అనగాని శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. మును పెన్నడూ లేని విధంగా రేపల్లెను అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గోలి వెంకటేశ్వరరావు, రెబ్బ కోదండరాం, దివి శాస్త్రి, ఆరేపల్లి వీరబాబు, ఆరేపల్లి నాగయ్య, తుళ్లూరి శ్రీను, దివి ధనుంజయ పాల్గొన్నారు.

ఓటర్లకు మహేంద్రనాథ్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చీరాల ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య తనయుడు మహేంద్రనాథ్ బుధవారం మొక్కలు చెల్లించారు. ఎన్నికల్లో తన తండ్రి గెలిస్తే నూట ఒకటి కొబ్బరికాయలు కొడతానన్న తన మొక్కులు చెల్లించుకున్నట్లు మీడియాకు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా త్రిముక పోటీలో సైతం అఖండ మెజార్టీ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఓట్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పొగడదండ వెంకట సుబ్బారావు, నరసింహ, అందే శ్రీనివాసరావు, పోతురాజు, గొల్లప్రోలు కృష్ణ, శ్రీపాలశెట్టి

వెంకటేశ్వరదేవస్థానంలో మహేంద్రనాద్

భార్గవరావు, దోగుపర్తి బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాభిమానమే గెలిపించింది..

"ప్రజాశక్తి"తో అద్దంకి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

'ప్రజాభిమానమే నన్ను ఐదవ సారి శాసనసభ్యుడిగా గెలిపించింది' అని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో చరవాణిలో బుధవారం మాట్లాడారు. ఆయన మాటల్లోనే...

గొట్టిపాటి రవికుమార్

ప్ర. ఎన్నికల ఫలితాలపై మీ అభిప్రాయం ఏమిటి?

గొట్టిపాటి : మంగళవారం వచ్చిన ఎన్నికల ఫలితం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇంతకు ముందు ఎప్పుడు లేని విధంగా 25వేలకుపైగా మెజారిటీని అద్దంకి నియోజకవర్గ ప్రజలు ఇచ్చారు. నాపై వారికున్న అభిమానం. ఆ అభిమానానికి నేనెప్పుడూ కృతజ్ఞుడనే. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి, ప్రజల సౌకర్యాల కల్పనపైనే దృష్టిపెట్టి పనిచేస్తాను.

ప్ర. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు ఏ నాయకుడు వరుసగా ఐదుసార్లు గెలవ లేదు. మీరు ఒక్కరే ఐదు సార్లు వరుసగా గెలిచి చరిత్ర సృష్టించారు. దీనిపై మీ స్పందన ఏమిటి?

గొట్టిపాటి : గత 20 సంవత్సరాలుగా ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజలతో ఉండి పనిచేశాను. ప్రజలందరికీ సన్నిహితంగా ఉంటున్నాను. వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నాను. సాధ్యమైనంత మేరకు సమస్యల పరిష్కారం కోసమే పనిచేశాను. ప్రజలు దీనిని బాగా గుర్తించారని అనుకుంటున్నాను. రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజలతో ఉండాలని, వారితోనే జీవించాలని, అలాంటి వారికే ప్రజలు పట్టం కడతారని నమ్ముతున్నాను. నిజాయితీతో పనిచేసే నాయకుడికి ప్రజలు ఎప్పుడూ అండగా నిలుస్తారని మరోసారి ప్రజలు రుజువు చేశారు.

ప్ర. నియోజకవర్గంలో సమస్యలపై మీ పని ఎలా ఉంటుంది?

గొట్టిపాటి : నియోజవర్గంలో అనేక ప్రజా సమస్యలు ఇంకా ఉన్నాయి. వాటిని రానున్న ఐదేళ్ల కాలంలో తప్పనిసరిగా పరిష్కరిస్తాను. అందుకు ప్రజల సహకారం, అధికారులు, నాయకుల సహకారం కూడా కావాలి. మా పెదనాన్న గొట్టిపాటి హనుమంతరావు నుండి నాకు రాజకీయ వారసత్వం వచ్చింది. ప్రజలు కష్ట కాలాల్లో కూడా తమ కుటుంబంతోనే ఉన్నారు. ప్రజల అండ దండలతోనే రాజకీయాల్లో ఉండగలుగుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశంకు ప్రజలు భారీ ఆధిక్యతను ఇచ్చారు. ప్రజల ఆకాంక్షను వమ్ము చేయకుండా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనించేందుకు నా వంతు సహకారాన్ని అందిస్తాను. ఇంతటి విజయాన్ని కట్టబెట్టిన అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ కృతజ్ఞుడిగా ఉంటాను.

కొండయ్యను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

ఎంఎల్ఎ కొండయ్యకు ఘన సత్కారం

ప్రజాశక్తి - చీరాల

20వేలకుపైగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎంఎల్ఎ ఎంఎం కొండయ్యను పలువురు టిడిపి నేతలు, అభిమానులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విజయోత్సవం బుధవారం నిర్వహించారు. టిడిపి ఎన్నికల జిల్లా పరిశీలకులు బిసిహెచ్ గరటయ్య, పలువురు ప్రముఖులు కలసి ఆయనను శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని వార్డుల్లో టిడిపి విజయానికి కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. నియోజవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి యువత, మహిళలు టిడిపి కార్యాలయానికి చేరుకొని పూలదండలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కొండయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల రుణం తీర్చుకుంటా

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

తనను భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి 13,979 ఓట్ల భారీ మెజార్టీతో వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబుపై విజయం సాధించారు. దీంతో పట్టణంలో బుధవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న వినాయక స్వామి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున చేరుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అభివాదం చేసుకుంటూ తన వాహనంలో ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన కార్యకర్తలను, నాయకులను, అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

తనను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించిన మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. అయిదేళ్ల పాటు సాగిన అరాచక పాలనపై తమ తిరుగుబాటును ప్రజలు ఓట్ల రూపంలో బయటపెట్టారని అభివర్ణించారు. కూటమి పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని తెలిపారు. కష్టకాలంలో వెన్నంటి నిలిచిన మార్కాపురం నియోజకవర్గ ప్రజల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనని భావోద్వేగానికి లోనయ్యారు. రెండోసారి విజేతగా నిలిచేందుకు సహకరించిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులకు నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించారని దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. అందుకే వైసిపి పాలనతో విసిగిపోయిన జనం రాష్ట్రవ్యాప్తంగా కూటమికే పట్టం కట్టారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు ఇది చెంపపెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పట్టువదలని విక్రమార్కుడు.. విజయుడు

పదేళ్ల కఠోర శ్రమతో ఎమ్మెల్యేగా గెలుపొందిన బిఎన్ విజయకుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పట్టు వదలని విక్రమార్కుడిలా నిరంతరం కార్యసాధకుడుగా పనిచేసి సంతనూతలపాడు ఎమ్మెల్యేగా అపూర్వమైన విజయాన్ని అందు కున్నాడు బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్. 2009లో కాంగ్రెసు పార్టీ తరపున తొలిసారి పోటీచేసి విజయాన్ని అందుకున్న ఆయన మళ్లీ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి 10 ఏళ్ల సమయం పట్టింది. ఈ 10 ఏళ్ల కాలంలో ఆయన ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు. 2009లో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. సిఎంఆర్ఎఫ్ ఫండ్ తేవడంలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2014లో ఆయన టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ఆ సమయంలో రాష్ట్రంలో టిడిపి అధికారంలో రావడంతో ఆయన ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో బాగా కృషి చేశారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆ కాలంలో బాగా దగ్గరయ్యారని చెప్పవచ్చు. 2019లో టిడిపి అభ్యర్థిగా మళ్లీ టిడిపి తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2019 నుంచి 2024 జూన్ 3 వరకు ప్రజల మధ్యనే ఉంటూ పనిచేశారు. 2014, 2019 ఎన్నికల్లో ఓటమి చెందినా మొక్కవోని పట్టుదలతో ప్రజల మధ్యే ఉంటూ వారికోసం నిరంతరం పనిచేశారు. అలా గత 10 ఏళ్ల కాలం ప్రజల కోసం పనిచేయడమే నేటి ఆయన విజయానికి కారణమని చెప్పవచ్చు. ఆ కృషి ఫలితమే జిల్లాలో అత్యధిక మెజారిటీ సాధించిన వారిలో రెండవవాడిగా నిలిచారు.

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని ఇంటిలోకి ఆహ్వానిస్తున్న అక్కాచెల్లెళ్లు, ఆడపడుచులు

అశోక్‌రెడ్డికి కుటుంబ సభ్యుల స్వాగతం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్: గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి గిద్దలూరు ఎమ్మెల్యే గా విజయం సాధించి గిద్దలూరు పట్టణం నిర్మల్ నగర్‌లో తన ఇంటిలోకి మొదటిసారి అడుగుపెట్టారు. ఎన్నికలు అనే మహా సంగ్రామంలో ప్రజాభిమానంతో గిద్దలూరు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తుముల అశోక్‌రెడ్డి మొదటిసారి తన ఇంటిలోకి అడుగిడిన సందర్భంగా బుధవారం తన అక్కాచెల్లెళ్లు, ఆడపడుచులు పసుపు కుంకుమ హారతులతో, వేదపండితుల దీవెనలతో ఇంటిలోకి ఆహ్వానించారు. ఇంటికి చేరిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులతో, ప్రజలతో విజయోత్సవ సంతోషం పంచుకున్నారు. నియోజకవర్గంలోని వేలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అశోక్‌రెడ్డికి శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానాలతో శుభా కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నివాస ప్రాంతం అంతా వేలాదిమంది ప్రజలతో నిండిపోయింది.

సేవకుడిగా పని చేస్తా: ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఐదేళ్ళ సేవకుడిగా పని చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. కనిగిరి నియోజక వర్గంలోని 6 మండలాల నుంచి టిడిపి శ్రేణులు, ప్రజలు ఆయనను కలిసి అభినందనలు తెలిపేందుకు

మాట్లాడుతున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌కు భారీ సంఖ్యలో చేరుకోవడంతో ఆ ప్రాంగణం అంతా కోలాహలంగా మారిపోయింది. డాక్టర్ ఉగ్రను నాయకులు, ప్రజలు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాను సిద్ధమని తెలిపారు. తాను ఇచ్చిన సూపర్ ఫైవ్ హామీల అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీలు అమలు చేసే విధంగా, కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విధంగా పాటుపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, కుందూరు తిరుపతిరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, పిచ్చల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, క్రాంతి శీను, వివిఆర్ మనోహర్రావు, జెబీవీ సద్గురుమూర్తి, ఎం ఓబుల్ రెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, కాసు హరికృష్ణారెడ్డి, షేక్ బారాయి మామ్, ఈర్ల కిషోర్, నారపరెడ్డి వెంకటరెడ్డి, సుబ్బారావు, షేక్ బుడే సాహెబ్, కరణం అరుణ, ఆర్వీనారాయణ, ఐవి నారాయణ, చింతపాటి లక్ష్మయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, బ్రహ్మం గౌడ్, ఎన్‌సి మాలకొండయ్య, బి వెంగయ్య తదితరులు పాల్గొని డాక్టర్ ఉగ్రకు అభినందనలు తెలిపారు.

'కందుల' గెలుపులో కీలకం 'మార్కాపురం'

కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం: అప్పుడూ... ఇప్పుడూ... టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గెలుపులో మార్కాపురం ఓటర్లు కీలకమే. 2009లో జరిగిన ఎన్నికల్లోనూ మార్కాపురం మున్సిపాలిటీ ఓటర్లు 10,500 ఓట్ల మెజార్టీని కందులకు ఇచ్చారు. 2009లో జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలోని మార్కాపురం మండలం, తర్లుపాడు మండలం, కొనకనమిట్ల మండలం, పొదిలి మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కెపి కొండారెడ్డికి మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్ మెజార్టీని అధిగమించి కందుల నారాయణరెడ్డి టిడిపి తరపున తొలిసారిగా 9,500 ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. అప్పట్లో మార్కాపురం మున్సిపాలిటీలో ప్రతి మూడు ఓట్లలో రెండు ఓట్లు కందులకు పడ్డాయి. ఈ ఎన్నికల్లోనూ అదే జరిగింది. మార్కాపురం మున్సిపాలిటీ ఓటర్లు మరోసారి ఆదరించారు. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో 8,196 ఓట్ల మెజార్టీ అందించారు. వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబుకు అక్కడక్కడా స్వల్ప మెజార్టీ దక్కినా... నియోజకవర్గం అంతటా కందుల నారాయణరెడ్డి హవా కొనసాగింది. వైసిపి ఆధిక్యాన్ని అధిగమించి మొత్తానికి 13,979 ఓట్ల మెజార్టీతో కందుల నారాయణరెడ్డి విజయాన్ని సొంతం చేసుకున్నారు.

ఉపకార వేతనానికి ఏడుగురు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్: మండలంలోని 5 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఏడుగురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు ఎంఈఓ జె ప్రసాద్‌రావు తెలిపారు. అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రామగిరి సిద్ధిక్, మకర ధాత్రి, శీలంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గుర్రం సుప్రజ, తీకెనం హరిత, సి నాగులవరం పాఠశాల నుంచి ఋషికేతన్ రెడ్డి, సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత, చెన్నపునాయునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఒక్కొక్కరు చొప్పున జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు చెప్పారు. ఈ విద్యార్థులు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.12,000 వంతున నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వం నుంచి స్కాలర్ షిప్ వస్తుందని తెలిపారు.

టిడిపి జయవరం గ్రామ అధ్యక్షుడి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్న తెలుగువారు

అమెరికాలో తెలుగువారి సంబరాలు

ప్రజాశక్తి-టంగుటూరు

ఏపి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో టిడిపి భారీ ఆధిక్యంతో గెలుపొందడంతో చంద్రబాబు మరలా సిఎం కావాలని, అమెరికాలో వున్న తెలుగువారు మిఠాయిలు పంచుకొని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. టంగుటూరు మండలం, జయవరం గ్రామ టిడిపి అధ్యక్షులు యర్రమోసు సుధాకరబాబు తెలుగు వారితో కలిసి అమెరికాలో మిఠాయిలు పంచుకున్నారు. వీరు అమెరికాలోని మిచిగాన్ రాష్ట్రంలో డెట్రాయిట్ సిటీలో కౌంటిన్ టౌన్ నుంచి టంగుటూరులోని ప్రజాశక్తిని సంప్రదించారు. పసుపు దుస్తులు ధరించి, తెలుగు దేశం జెండాలు చేపట్టి తమ సంతోషాన్ని తెలిపారు. సుధాకర్‌బాబు కుమారుడు, కుమార్తె అల్లుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలలో అమెరికాలో స్థిరపడటంతో ఎన్నికల అనంతరం ఆయన అమెరికా వెళ్లారు. ఈ కార్యక్రమంలో యర్రమోసు అజయ్ చౌదరి, గింజపల్లి శ్రీహర్ష, పోలవరపు హర్ష, నల్లపనేని శ్రీరామ్, పత్తి వినయ్ పలువురు తెలుగు వారు పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్ష పదవికి రాజీనామా

ప్రజాశక్తి-వెలిగండ్ల

గజ్జల వెంకటరెడ్డి

వైసిపి వెలిగండ్ల మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఈ నెల 13వ తేదీ జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వెలిగండ్ల మండలంలో వైసిపికి మెజార్టీ తీసుకురాలేకపోయినందుకు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షునికి తన రాజీనామా లేఖను పంపించారు. అధ్యక్ష పదవి పొందిన రెండున్నర సంవత్సరాల నుంచి వెలిగండ్ల మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశానని అయినా ఎన్నికల్లో వైసిపికి వెలిగండ్ల మండలంలో మెజార్టీ రానందున రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి నుంచి పార్టీలో కార్యకర్తగా పని చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

పంచాయతీ కార్యాలయానికి పసుపు రంగు వేసిన దృశ్యం

'పంచాయతీ'కి పసుపు రంగు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన మరుసటి రోజే త్రిపురాంతకం మండలంలోని గణపవరం గ్రామంలో గల గ్రామ పంచాయితీ కార్యాలయానికి బుధవారం పసుపు రంగు వేశారు. ఇప్పటి దాకా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ పార్టీ హవా సాగింది. అయితే రాష్ట్రంలో భారీ మెజార్టీతో టిడిపి గెలవడంతో టిడిపి కార్యకర్తలు తమ గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి ఉన్న రంగు తొలగించారు. టిడిపికి చెందిన పసుపు రంగును కార్యాలయానికి వేయించారు.

సత్యను, స్వామిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కొండపి

టిడిపి కూటమికి భారీ స్థాయిలో సీట్లు వచ్చిన సందర్భంగా టిడిపి కొండపి మండల నాయకులు కొండరు ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందరి కృషి వల్ల ఇంత మెజారిటీ, ఫలితాలు వచ్చాయని సత్య అన్నారు.

తెనాలి ఎంఎల్ఎ నాదేండ్ల మనోహర్‌కు సత్కారం

మనోహర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సతీష్

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన తెనాలి ఎంఎల్ఎ జనసేన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మండలంలోని ఉప్పుడి ఎంపీటీసీ అల్లంశెట్టి సతీష్ బాబు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ వైసిపి ఎంపిటీసీగా ఎంపికైన తాను ఉప్పుడి పరిధిలోని ప్రజల సమస్యలు పరిష్కరించ లేక పోయానని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ నుండి నిధులు రాకపోవటంతో వైసిపికి రాజీనామా చేసి ఎన్నికలకు ముందు జనసేనలో చేరినట్లు తెలిపారు. నాదెండ్ల మనోహర్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాసంశెట్టి మహేష్, శంకర్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ బాబు

నియంతపై తిరుగుబాటే ప్రజా తీర్పు

ప్రజాశక్తి - బాపట్ల

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ పాలనపై ప్రజల తిరుగుబాటుకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని టిడిపి జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయే విధంగా ప్రజలు ఓటుతో ఊహించని తీర్పు ఇచ్చారని అన్నారు. జనసేన నాయకులు పవన్ కళ్యాణ్‌కు, జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీతో టిడిపికి విజయం కట్టబెట్టిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి ఎన్నికల జిల్లా పరిశీలకులు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ ఊహించని మెజారిటీని ప్రజలు టిడిపికి కట్టబెట్టారని అన్నారు. 20ఏళ్లుగా బాపట్లలో ప్రాతినిధ్యాన్ని కోల్పోతూ వస్తున్న టిడిపికి అత్యధిక మెజారిటీతో నరేంద్ర వర్మను గెలిపించి బాపట్ల ప్రజలు చరిత్ర సృష్టించారని అన్నారు. జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె, చీరాల, అద్దంకి, పర్చూరు నియోజక వర్గాల్లో టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిం చిన ఓటర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధనరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తాతా జయప్రకాష్ నారాయణ, న్యాయవాది కళ్ళం హరినాథరెడ్డి, పమిడి భాస్కరరావు, తానికొండ దయాబాబు, గోపాపురం సంధ్య, బూర్లె రామ సుబ్బారావు పాల్గొన్నారు.

బధిరుల ఆశ్రమ పాఠశాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - అద్దంకి

చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 25ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న బధిరుల ఆశ్రమ పాఠశాల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి 1 నుండి 10వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం తెలిపారు. 4 నుండి 16ఏళ్లలోపు వయసు కలిగి వినికిడి లోపం, మాటలు రాని, బుద్ధి మంధ్యత గలవారు ప్రవేశానికి అర్హులని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి చెందిన వారైన అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ప్రవేశం పొందిన వారికి ఉచిత విద్య, ఉచిత హాస్టల్ సదుపాయలతో పాటు వృత్తి విద్య, కంప్యూటర్స్ నందు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు అద్దంకిలోని బదిరుల ఆశ్రమ పాఠశాల నందు గాని, 9290083319, 8978923919, 9676699034 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణతోనే జాతికి రక్షణ

బాపట్లలో గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - బాపట్ల

కాలుష్యం కోరల నుండి జాతిని రక్షించేందుకు పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎస్ఎంజి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి వేదవతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో పట్టణంలోని సరస్వతి మెమోరియల్ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పర్యావరణహితమైన జీవనశైలి అలవర్చుకుంటేనే భూగోళంపై మానవాళి జీవన మనుగడ సాధ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సహజ వనరులను కొల్లగట్టడాన్ని నివారించగలిగితేనే భవితరా లకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించగలమని అన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని నిర్మూలించాలని అన్నారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, అధ్యాపకులు జాన్‌సైదా, ఉదయభాస్కర్, లావణ్య, సునీత, రమ్యలత, సుమతి, బేబీరాణి, లక్ష్మితులసి, అన్వర్ పాల్గొన్నారు.

బాపట్లలో మొక్కలు నాటుతున్న ఐటిసి, పంచాయతీ సిబ్బంది

బాపట్ల : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో ఐటిసి, సెర్చ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మండలంలోని ముత్తాయపాలెం గ్రామంలో ఘన వ్యర్థాలు నిర్వహణ షెడ్ వద్ద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కార్యదర్శి విజయ్ సారధి కోరారు. కార్య క్రమంలో సెర్చ్ సంస్థ ప్రతినిధులు నాగరాజు, కృష్ణ, అరుణ్, పంచాయతీ కార్యాలయం సిబ్బంది, హరిత రాయబారు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో మొక్కలు నాటుతున్న వాసవి క్లబ్ సభ్యులు

భట్టిప్రోలు : పర్యావరణ పరిరక్షణ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు బోర్లే సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామ దేవత దండి పార్వతి అమ్మవారి దేవస్థానం నందు మొక్కలు నాటారు. స్థానిక తమన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల్లో పాఠశాల హెచ్ఎం శ్రీరామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, పర్యావరణ మిత్రుడు మద్దుల వెంకట రాజారాం, బొలిశెట్టి శ్రీనివాసరావు, మానేపల్లి లక్ష్మీనరసింహం, నంబూరు నాగభూషణం, క్లబ్ సెక్రటరీ బూర్లే చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ పి లాజర్

చెరుకుపల్లి : పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు చపట్టాలని ఎంఇఒ పి లాజర్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొలపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈఓ పి లాజర్, పాఠశాల హెచ్ఎం కె కవిత, పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

కర్లపాలెం : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీస్ వద్ద పర్యావరణ పరిరక్షణపై కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు అందరు కృషి చేయాలని అన్నారు. గంపాల వెంకటరెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్రకృతిని సంరక్షించు కుందాం అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గంపాల వెంకటరెడ్డి, ఆట్ల వెంకటేశ్వరరెడ్డి, సమ్మెట వెంకటేష్ పాల్గొన్నారు.

అద్దంకిలో మొక్కలు నాటుతున్న హెచ్ఎం కెవి శ్రీనివాసరావు

అద్దంకి : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు మేరకు వారం రోజులు పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండలంలోని చక్రాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం కెవి శ్రీనివాసరావు తెలిపారు. మొదటి రోజు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వల్ల పర్యావ రణానికి కలిగే హాని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు విరివిగా నాటాలని అన్నారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞలు చేయించారు. అవగాహన కోసం ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ అండ్ ప్రొటెక్షన్ కంట్రోలర్ సభ్యులు టి శేషగిరి నాయుడు, ఉపాధ్యాయులు పి జ్యోతినిర్మల, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రపంచ పర్యావరణ దినోత్సవంను విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల ఇడుపులపాడు నందు ఘనంగా నిర్వహించినారు. ప్రతి ఏటా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని పాఠశాల హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి అన్నారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

ఇంకొల్లులో మొక్కలు నాటుతున్న హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి

1972 జూన్ 5 నుంచి 16వరకు మానవ పర్యావరణంపై ఐక్య రాజ్య సమితి సమావేశ మైందని అన్నారు. 1973లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నట్లు తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏట జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో ఎన్టీఆర్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. రోటరీ సెక్రటరి చప్పిడి వీరయ్య, ఉపాధ్యక్షులు మలాది శ్రీనివాసరావు, సహాయ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, షేక్ మొహమ్మద్ రఫీ, హోమియో డాక్టర్ కావూరి రఘుచంద్, కాలేజీ ప్రిన్సిపాల్ రత్తయ్య, కరెస్పాండంట్ అంజి రత్తయ్య పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జడ్జి ఎస్‌కె రెహానా

చీరాల : వాతావరణంలో కాలుష్యం రోజు రోజుకి పెరగడం వల్లనే ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రెహానా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు భవన ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకాంక్షించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి రమేష్ బాబు, న్యాయ వాది ఆరోగ్యరావు, పిఎల్‌వి, ఎస్‌డి మతీన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కవిరాజు సుబ్బారావు మృతి

ప్రజాశక్తి - వేటపాలెం

కడెం సుబ్బారావు

కవిరాజు బిరుదాంకితులు కడెం వెంకట సుబ్బారావు (100) వయోభారంతో మంగళవారం రాత్రి కన్ను మూశారు. స్థానిక బండ్ల బాపయ్య విద్యా సంస్థల్లో తెలుగు పండిట్, కవిరాజుగా పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితులు కడెం వెంకట సుబ్బారావు భౌతిక కాయాన్ని ప్రముఖులు సందర్శించి ఘనంగా నివాళి అర్పించారు. మండలంలోని పందిళ్లపల్లి గ్రామ వాస్తవ్యులు వెంకట సుబ్బరావు రచించిన జీవన జ్యోతి, ఖడ్గ తిక్కన కావ్య నాటకం, బండ్ల బాపయ్య శెట్టి జీవిత చరిత్ర, పుణ్య పురుషుడు వేమన పద్య శతకం రచనలను పూర్వపు సుప్రీంకోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. వివేకాక దేవాంగ పురాణం, మను కావ్య ఆత్మ శిఖరాగ్రం రెండు భాగాలు రచించి పరిపూర్ణ రాజయోగం బాశిష సాత్వికం రచనలు చేసి కవిరాజు బిరుదును పొందారు. ఆయనకు న్యాయవాది జోగుపర్తి ప్రసాద్, తాడిపోయిన కేశవరావు, సత్రం మల్లేశ్వరరావు, విశ్వేశ్వరరావు, అచల పరిపూర్ణ మండలి సమాజం, రిటైర్డ్ ఎంపీడీఓ పొగడదండ వెంకట సుబ్బారావు తదితరులు నివాళి అర్పించారు.

నైరాశ్యంలో వైసిపి శ్రేణులు

బాలినేని ఓటమికి గల కారణాలపై విశ్లేషణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నియోజకవర్గంలో మాజీ మంత్రి, వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి ఓటమి పాలవడంతో వైసిపి శ్రేణులు నైరాశ్యం చెందాయి. ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. బూత్‌లు వారీగా పోలైన ఓట్లు, ఏపార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయనే దానిమీద లెక్కలు కడుతు న్నారు. ఎక్కడ తమకు మైనస్ జరిగిందనే విషయాలను ఆరాతీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి భారీ ఓటమి చవిచూసినప్పటికీ ఒంగోలు నియోజకవర్గంలో బాలినేని ఓటమిపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

బాలినేని శ్రీనివాసరెడ్డి (ఫైల్)

పనిచేయని తాయిలాలు..

ఒంగోలు నియోజకవర్గంలో ఇప్పటికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని శ్రీనివాసరెడ్డి 2024 ఎన్నికల్లో కూడా గెలిచి సూపర్ సిక్స్ కొట్టాలనే తలంపుతో ఎన్నికల బరిలో దిగారు. అందుకు అనుగునంగా ఆయన గెలుపు కోసం సర్వఅస్త్రాలను ప్రయోగించారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కంటే ఓటర్లుకు ఎక్కువగానే డబ్బుల పంపిణీ చేసినట్లు ప్రచారం ఉంది. కొన్ని చోట్ల ఓటర్లకు బియ్యం బస్తాలు కూడా అదనంగా ఇచ్చినట్లు తెలిసింది. ఇక ఎన్నికలకు ముందు సుమారు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ఈ పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వేటినీ ప్రజలు ఆదరించలేదని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. తనను గెలిపిస్తే ఒంగోలులో అండర్ గ్రౌండ్ డ్రేనేజీని ఏర్పాటు చేస్తానని, నగర ప్రజలకు రోజు తాగునీరు ఇస్తానని, ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారందరికి ఇళ్లు కట్టించి ఇస్తానని, టౌన్‌షిప్‌లు నిర్మిస్తానని, నగరాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తానని బాలినేని తన ఎన్నికల వాగ్ధానంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ విషయాలను కూడా ఓటర్లు విశ్వసించలేదని తేలిపోయింది. తెలుగుదేశం పార్టీ హయాంలో 70శాతం మేర నిర్మాణాలు పూర్తయిన టిడ్కో ఇళ్లను పూర్తి చేయించడంలోనూ, నిర్మాణాలు పూర్తయినంతవరకైనా ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించడంలోనూ బాలినేని వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను సైతం అటకెక్కించడం కూడా బాలినేనికి ప్రతిబంధకంగా మారింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయని బాలినేని శ్రీనివాసరెడ్డి అనేక సందర్భాలలో చెప్పారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించడంతో బాలినేని శ్రీనివాస రెడ్డి ఓటమి కూడా అనివార్యమైంది. కనీసం ఎన్నికలకు ముందు ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులైనా తమను ఆదరిస్తారని భావించిన బాలినేని శ్రీనివాసరెడ్డికి వారి మద్దతు కూడా పెద్దగా లేదని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి.

బాలినేని చుట్టూ వివాదాలు...

బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ ధపా వైసిపి తరపున ఒంగోలు నియోజకవర్గంలో పోటీ చేయడమే ఓ సంచలంగా మారింది. బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ ధపా ఒంగోలు నుంచి పోటీ చేయరని, జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తారని మొదటి నుంచి ప్రచారం జరిగింది. ఓ దశలో బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ మారతాడంటూ పెద్దఎత్తున ప్రచారం జరిగింది. చివరికి బాలినేని శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకొని తాను పోటీ చేస్తే ఒంగోలు నుంచే పోటీ చేస్తానని, వైసిపి నుంచే పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. అన్నట్లుగానే వైసిపి ప్రకటించిన అభ్యర్థుల చివరి జాబితాలో బాలినేని శ్రీనివాసరెడ్డికి ఒంగోలు టిక్కెట్ ఖరారైంది. బాలినేనికి టిక్కెట్ విషయంలో అధిష్టానం చివరివరకు క్లారిటీ ఇవ్వకపోవడంతో ఆ పార్టీ క్యాడర్‌లోనూ నిర్లిప్తత కనిపించింది. టిక్కెట్ దక్కిన తరువాత ఒంగోలులో జరిగిన పలు పరిణామాలు బాలినేనికి ప్రతిబంధకంగా మారాయి. అందులో ప్రధానంగా ఎన్నికల ప్రచారం సందర్భంగా సమతానగర్ వద్ద జరిగిన గొడవ పెద్ద వివాదానికి తెరలేపింది.

బాలినేని శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం ఆయన కోడలు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఓ వాలంటీర్ పాల్గొనడం, ఆ దృశ్యాలను ఆప్రాంతానికి చెందిన టిడిపి మహిళ ఒకరు సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీయడమే ఈ వివాదానికి కారణం. ఈ క్రమంలో అక్కడ వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరు పార్టీల నేతలు కొట్టుకున్నారు. పలువురికి గాయాలయ్యాయి. గొడవ అనంతరం చికిత్స కోసం ఇరుపార్టీల కార్యకర్తలు రిమ్స్ వైద్యశాలలో చికిత్స కోసం వెళ్లారు. అక్కడ కూడా బాలినేని శ్రీనివాసరెడ్డి తన క్యాడర్‌తో వెళ్లి చిన్నపాటి గొడవను కాస్త పెద్దది చేశారనే విమర్శలు వచ్చాయి. ఈ గొడవలో వైసిపి కార్యకర్తలు రిమ్స్ వైద్యశాలలో అద్దాలు ధ్వంసం చేయడం, టిడిపి వాళ్ల కార్ల అద్దాలు పగలగొట్టడం వివాదస్పదమైంది. దీన్ని బాలినేని శ్రీనివాసరెడ్డి ఖండించలేదు. తమ వైఖరి కరెక్టే అన్నట్లు ఆయన అనేక సందర్భాలలో మాట్లాడారు. ఈ విధానం కూడా బాలినేనికి మైనస్సేనని చర్చ జరుగుతోంది.

భూవివాదాలు..

ఇంకోవైపు ఐదేళ్ల పాలనలో ఒంగోలు చుట్టూ నెలకొన్న భూ వివాదాలు బాలినేని చుట్టూ ఎక్కువగా తిరిగాయి. నకిలీ రిజిస్ట్రేషన్లు, భూ ఆక్రమణలు అనేకం తెరమీదకు వచ్చాయి. ఇందులో ఒకటి, అరా టిడిపి వాళ్లు ఉన్నప్పటికీ పదుల సంఖ్యలో అక్రమాలకు పాల్పడిన వైసిపి వారితో పోలీసులు జాబితా తయారుచేశారు. దీంతో బాలినేని శ్రీనివాసరెడ్డి సిట్ విచారణ వేయించారు. సిట్ విచారణలో అనేక అంశాలు బయటకు రావడం, వైసిపి వాళ్లే ఎక్కువ మంది అక్రమార్కులుగా ఉండటంతో సిట్ విచారణ కాస్త నీరు గారింది. ఈ విచారణ అర్థాంతరంగా ఆగిపోవడం పెద్ద చర్చనీయాంశమైంది. దీనికి తోడు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు ప్రణీత్‌రెడ్డి మీద పలు ఆరోపణలు రావడం కూడా బాలినేని శ్రీనివాసరెడ్డికి మైనస్ అయ్యింది.

అంచనాలు తారుమారు

ఒంగోలు నియోజకవర్గంలో గెలుపుపై వైసిపి, టిడిపి అభ్యర్థులు ఎవరికి వారు ఆది నుంచి ధీమాగా ఉన్నారు. ఎన్నికల పోలింగ్ వరకు ఇదే ధీమాను ప్రదర్శించారు. పోటీ హెూరాహెూరీగా జరిగింది. ఓటర్లు మాత్రం సైలెంట్ ఓటింగ్ చేశారు. దీంతో ఒంగోలు నియోజకవర్గ ఓటర్ల నాడీ ఎవరికీ అంతుచిక్కలేదు. చివరికి ఎవరు గెలిచినా మెజారిటి ఐదు వేల నుంచి పదివేలలోపే ఉంటుందనే ప్రచారం జోరందుకుంది. అయితే మంగళవారం వెలువడిన తుది ఫలితాలలో టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ 34,100 ఓట్లతో భారీ మెజారిటీని సాధించడం ఒంగోలు నియోజకవర్గంలో అంచనాలను తారుమారు చేసింది.

ఆనందబాబుకు స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు

ఆనందబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి రవి కరణ్ యూత్ ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన నక్క ఆనందబాబుకు బుధవారం ఘన సత్కారం చేపట్టారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు ఆనందబాబుకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ఫలితాల అనంతరం రెండవ రోజే కార్యక్రమం ఏర్పాటు చేయడంతో నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు హాజరయ్యారు. వీరందరికీ రవికిరణ్ ప్రత్యేకంగా భోజన వసతి ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి నియోజకవర్గ ఓటర్లకు ఆనందబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు ఆనందబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భట్టిప్రోలు మండలం ఐలవరం నుండి టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. టిడిపి భట్టిప్రోలు మండల కన్వీనర్ వాకా శేషుబాబు, కొల్లూరు మాజీ ఎంపీపీ కనగాల మధుసూధన ప్రసాద్, భట్టిప్రోలు మాజీ ఎంపీపీ వాకా సుధా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, ఎస్సీ సెల్ నాయకులు కనపర్తి సుందర్రావు, నాయకులు కైతేపల్లి షాలెంరాజ్, యడ్ల జయశీలరావు, ఉక్కడాల ఆనంద్, దీపాల బాలతేజశ్రీ, వామనపల్లి కోటేశ్వరరావు, వేములపల్లి రత్న గోపాల్, ధనుంజయరావు, రాయన ప్రసాదరావు పాల్గొన్నారు.

ఇంకొల్లులో భారీ ర్యాలి నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

టిడిపి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత రెండు రోజులుగా వాతావరణం చల్లబడింది. అదే విధంగా రాజకీయం వేడి ఇక తగ్గనుంది. ఫలితాల్లో ఒక వైపే మెజార్టీ సాధించటంతో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. విజయోత్సవంలో నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహిం చారు. మండలంలోని నాగండ్ల, నక్కలపాలెం, కొనికి, దుద్దుకూరు, భీమవరం, ఇడుపులపాడు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలవేసి నివాళి అర్పించి విజయోత్సవ ర్యాలీ డీజే, డప్పుల మోతలతో ఘనంగా నిర్వహించారు. పర్చూరు రోడ్లోని టిడిపి కార్యాలయం నుంచి రామ మందిరం, స్థూపం సేంటర్, జండా చెట్టు సెంటర్, సినిమా హాల్ రోడ్డు, పెద్ద బజారు, గంగవరం రోడ్డు, ఎన్‌టిఆర్ విగ్రహం, కృష్ణలయాల వద్ద ఘనంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయుడు హనుమంతరావు, మాజీ సర్పంచ్ బోడోవుల శ్యామ్ సుందర్, వాణిజ్య విభాగపు కార్యదర్శి పాలేరు రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ షేక్ మాభాష, మాజీ ఎంపీపీ షేక్ మొహమ్మద్ రఫీ, బాబర్, ఆరిఫ్, ఎంపీటీసీ ఆయిస్ బుడే, కొల్లూరి శివాజీ, కొల్లూరి మాధవి, కందిమల్ల అనంతలక్ష్మి, పురంశెట్టి వెంకటరత్నం, బొర్ర రేణుక, ఎడ్లూరి శాంతి, పి హనుమయ్య, ఎడ్లూరి దాసు, కరి శ్రీనివాసరావు, కొలూరి మాదవి పాల్గొన్నారు.

బాపట్లలో టిడిపి ఎమ్మెల్యేలదే రికార్డు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో తెలుగుదేశం నుండి గెలిచిన ఎంఎల్‌ఎ అభ్యర్థులే భారీ మెజార్టీని సాధించారు. 1952 నుండి 2024 వరకు జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే టిడిపి ఎంఎల్‌ఎలు భారీ మెజార్టీని సొంతం చేసుకున్నారు. బాపట్ల అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పడ్డాక అత్యధిక శాతం టిడిపి ఎంఎల్‌ఎలే భారీ మెజార్టీలను కైవసం చేసుకున్నారు. 1983లో టిడిపి ఆవిర్భావించాక చంపాటి విజయ రామరాజు టిడిపి తరపున తొలి ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. కోన ప్రభాకరరావుపై 29,432 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ అభ్యర్థి సూర్యనారాయణరాజుపై 18027 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత 1994లో కాంగ్రెస్ అభ్యర్థి పీటర్ పాల్‌పై టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ముప్పలనేని శేషగిరిరావు 41494 ఓట్ల భారీ మెజార్టీని సాధించారు. అప్పట్లో బీఎస్పీ తరపున పోటీ చేసిన కత్తి పద్మారావు 22వేల ఓట్లను సాధించారు. రాష్ట్రంలోనే డిపాజిట్ దక్కించుకున్న ఏకైక బిఎస్పి అభ్యర్థి కత్తి పద్మారావు కావడం విశేషం. అంత గట్టి పోటీలో కూడా టిడిపి తరపున పోటీ చేసిన ముప్పలనేని శేషగిరిరావు భారీ మెజార్టీని కైవసం చేసుకున్నారు. 2024 ఎన్నికల వరకు ఆ స్థాయిలో మరెవ్వరికీ అంతటి మెజార్టీ దక్కలేదు. తాజాగా ఎన్నికల్లో బాపట్ల నియోజక వర్గంలో 190925 ఓట్లు కాగా పోలైన 1,58,500 ఓట్లలో టిడిపి కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మకు 88827 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి కోన రఘుపతికి 62027 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబుకు 4088 ఓట్లు వచ్చాయి. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 968 ఓట్లు నరేంద్ర వర్మకు మెజార్టీ లభించింది. 27,768 ఓట్ల మెజార్టీ నరేంద్ర వర్మ పొందారు. ఇలా ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల ఫలితాల సరళి పరిశీలిస్తే బాపట్ల నియోజకవర్గంలో టిడిపి తరపున నలుగురు ఎంఎల్‌ఎల్లో భారీ మెజార్టీని సాధించిన వారిలో నరేంద్ర వర్మ ఒకరు కావడం విశేషం.

బాపట్ల ఎంఎల్‌ఎ నరేంద్రవర్మ

ఆన్‌లైన్‌లో నీట్‌కు సిద్ధం.. 597 మార్కులతో సత్తా..

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పృథివి హేమశ్రీ మంగళవారం విడుదల చేసిన ఆల్ ఇండియా మెడికల్ ఎంట్రెన్ 2024 నీట్‌లో 597/720 మార్కులు సాధించింది. 1214010046 హాల్‌టికెట్ నెంబర్‌తో హేమశ్రీ నీట్ పరీక్ష రాశారు. విజయవాడలోని శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ నందు బైపిసిలో ఇంటర్ పూర్తి చేసి 944మార్కులు సాధించారు. చీరాల సెయింట్ ఆన్స్ స్కూల్‌లో పదోతరగతి పూర్తి చేశారు. ఎటువంటి కోచింగ్ లేకుండా ఆన్లైన్‌లో కష్టపడి ప్రిపేర్ అయ్యింది. 2024 నీట్‌లో 597 మార్కులు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమె తండ్రి పృథివి హేమచంద్ర ఈపురుపాలెం పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తుండగా తల్లి అన్నపూర్ణ కొత్తరెడ్డిపాలెం ఎంపీయుపి స్కూల్ నందు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్నారు.

పృథివి హేమశ్రీ

మొక్కలు నాటుతున్న ఎంఎల్ కొండయ్య

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - చీరాల

పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యతని ఎంఎల్‌ఎ కొండయ్య అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం వద్ద టిడిపి నాయకులు, యువనేత అమర్నాద్‌తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ ఆవాసానికి మానవ జీవితానికి, సకల ప్రాణుల మడుగుడకు ప్రకృతి ఎంతో ఆవశ్యకమైనదని అన్నారు. ప్రకృతికి, జీవుల మనుగడకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని అన్నారు. పీల్చే గాలి నుండి తాగే ప్రతి నీటి చుక్క వరకు ప్రతిదీ ప్రకృతి నుండి మనకు లభించినదేనని అన్నారు. ప్రకృతితో జీవుల మనుగ ఉందని అన్నారు. జీవులు లేనిదే మానవ మనుగుడ లేదని అన్నారు. పెరుగుతున్న జనాభా తరుగుతున్న వనరులు, తద్వారా మనిషికి అత్యాశకు స్వార్థం ముదిరి ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తుందని అన్నారు. కర్బన ఉద్గారాల వినియోగం రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. అడవుల ధ్వంసం, చెట్లను నరికి వేయడం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. ప్రతి మనిషి పది మొక్కలకు తగ్గకుండా పెంచడం అలవాటు చేసుకోని ప్రకృతితో స్నేహం చేస్తూ ప్రకృతికి కాపాడుకోవాలని అన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు కౌతరపు జనార్ధన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, గంజి పురుషోత్తం పాల్గొన్నారు.

మహిళల ఆదరణ మరువలేనిది..

ఎమ్మెల్యే బిఎన్.విజయ్‌కుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎన్నికలలో గెలిపించి.. తోడ్పాటునందించిన మహిళల ఆదరణ మరువలేనిదని సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయం, తూర్పు బజారులలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ఆయన మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఎన్నికలలో ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేశారన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. భారీస్థాయిలో మెజార్టీ రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేశారని, వారిని పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయ ఆవరణలో 13వ వార్డు కౌన్సిలర్ గొల్లపూడి రమాదేవి, 12వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల అంజలీల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు విజయకుమార్‌ను సత్కరించారు. తూర్పు బజారులో జరిగిన కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో బిఎన్ విజయకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, వన్నం ప్రసాద్, ఉన్నం సుబ్బారావు, పూనాటి వెంకటరావు, జి.రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, వేల్పుల సుబ్బారావు, ఏ.శేషయ్య, ముస్లిం యూత్ నాయకులు ఎస్‌కె అహమ్మద్‌బాషా, ఎస్‌కె రఫీ, ఎస్‌కె అప్‌సాలేహా, మునీర్, మోమిన్, తెలుగు మహిళలు యడ్లపల్లి రమాదేవి, మన్నం రాజేశ్వరి, పమిడి పద్మశ్రీ, పూనాటి ధనలక్ష్మి పాల్గొన్నారు.



విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న మహిళలు

'దామచర్ల'కు అభినందనల వెల్లువ

- నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం - ఎమ్మెల్యే జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఒంగోలు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన దామచర్ల జనార్ధనరావుకి అభినందనలు వెల్లువెత్తాయి. ఒంగోలు టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావును టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తల రాకతో ఒంగోలు టిడిపి కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గంలోని ఒంగోలు మండలం, రూరల్ మండలం, కొత్తపట్నం మండలం, ఒంగోలు నగరంలోని 50 డివిజన్ల నుంచి డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ గత నెల రోజులు కూటమి విజయం కోసం అహర్నిశలు పనిచేసిన నాయకులు, కార్యకర్తలను ఎప్పుడూ మరచిపోనన్నారు. వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, మంత్రి శ్రీనివాసరావు, వై.శశికాంత్ భూషణ్, మేడికొండ మోహనరావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జి.రాజ్‌విమల్, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, బండారు మదన్, నండూరి చంద్ర, ఎన్.కుమార్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు రావుల పద్మజ, కె.కుసుమ కుమారి, ఆర్ల వెంకటరత్నం, టి.అనంతమ్మ, నాళం నరసమ్మ, పసుపులేటి సునీత పాల్గొన్నారు.

దామచర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

దామచర్లకు శుభాకాంక్షలు చెబుతున్న ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ అనపర్తి శ్రీనివాస్

'నీట్'లో మెరిసిన జిఎన్ఆర్ విద్యార్థులు

అభినందించిన కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నీట్‌లో జిఎన్ఆర్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ మార్కులతో మెరిశారు. స్థాపించిన మూడో సంవత్సరంలో జిఎన్ఆర్ మెడికల్ అకాడమీ విజయభేరి మోగించింది. 2024 మేలో జరిగిన నీట్ పరీక్షా ఫలితాలలో అకాడమీ విద్యార్థులు 720 మార్కులకు 12 మంది అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జిఎన్ఆర్ మెడికల్ అకాడమీ డైరెక్టర్స్ గోగినేని నాగేశ్వరరావు(ఫిజిక్స్), ఉన్నం ఉదయ్ కిషోర్ బాబు (జువాలజీ) మాట్లాడుతూ నీట్ పరీక్షా ఫలితాలలో వి.హనిష్కకు 637 మార్కులు, పి.విశ్వక్సేన్ 628, ఎన్.సుహాసిని-606 మార్కులు, పి.ప్రసాద్-605, బి.లక్ష్మి నరసింహ 595, జి.షాలేం రాజ్ 591, ఎస్‌డి మహియ 586, ఎం.లాస్య 584 మార్కులు, కె. లోకేష్ వర్మ 581, బి.రవి కుమార్ 580 మార్కులు, కె.యశస్వి 577, ఎస్‌కె ఫర్హానా 575 మార్కులు సాధించారన్నారు. సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భూమిపై జీవరాశులు మనుగడ కొనసాగాలంటే పర్యావరణం అవసరమని, వీటి పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బి.మాధవీలత తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు హరిత ప్రకాశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత రిమ్స్ ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీవాణి, జిల్లా లెప్రసీ కార్యాలయ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, హరిత ప్రకాశం ఫౌండేషన్ కార్యకర్తలు సిహెచ్ మాధవరావు, షేక్ మహబూబ్ బాషా, పి.మోహనరావు, బి.కృష్ణ, కె.కమల్, షేక్ అలీ, జి.నాగేశ్వరరావు, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న డాక్టర్ బి.మాధవీలత

దర్శి ప్రజలకు గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులకు, కార్యకర్తలకు, తన కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా మహిళలు, తల్లులకు దర్శి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. 40 రోజుల తక్కువ సమయంలో మీ ఆడబిడ్డగా ఆదరించి ఓట్లేసి తన గెలుపునకు ప్రయత్నించిన ప్రతి ఒక్కరి కషిని తాను మర్చిపోనన్నారు. మీ బిడ్డగా ఆదరించి నియోజకవర్గంలోని దాదాపు 48 శాతం మంది ప్రజలు తనకు ఓటేవారని చెప్పారు. వైసిపి చేసిన రాజకీయ కుతంత్రాలలో స్వల్ప ఓట్లతో మనం సాంకేతికంగా ఓడిపోయామన్నారు. అయినా ప్రజల్లో గెలిచామన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు దర్శి నుండి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించారని, మీరందరూ కూడా తనను మీ బిడ్డగా ఆదరించారని చెప్పారు. ఈ విజయంలో ముందుండి నడిపించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

గొట్టిపాటి లక్ష్మి

ప్రతి గ్రామం అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శేషమహల్ థియేటర్లో టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం అడుసుమల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఎప్పుడు మర్చిపోనని పేర్కొన్నారు. తన గెలుపు చనిపోయిన బొల్లా మాల్యాద్రి చౌదరికి విజయంగా ఇస్తానని చెప్పారు. కార్యకర్తలు ఎక్కడా తప్పు చేయొద్దని, తాను తప్పు చేసినా తనను మీరు ప్రశ్నించవచ్చని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పామూరు మండలంలో ట్రిబుల్ ఐటీ, నిమ్జ్, రైల్వేలైను పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. ఇంటింటి కొళాయి తప్పనిసరిగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కనిగిరి నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించడమే తన లక్ష్యమని, ప్రతి కార్యకర్త అలాంటి వారిని గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, నాయకులు వేలూరి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, ఎస్కే రహంతుల్లా, ఎస్.కె మౌలాలి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటా: ఉగ్ర

సిఎస్‌పురం: ఎన్నికలలో ఎంతో కష్టపడి తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని సిఎస్ పురం, డిజి పేట, రెగులచెలుక పంచాయతీల కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బి వెంగయ్య, నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, సిఎస్ పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, సత్యం, బత్తుల రమణయ్య, జయరాములు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడుని కలిసిన ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును బుధవారం నాడు కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని ఉండవల్లిలో ఆయన నివాసానికి వెళ్లి చంద్రబాబునాయుడికి శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే

అశోక్‌రెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-గిద్దలూరు

టిడిపి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ముత్తుముల అశోక్‌రెడ్డి నివాసానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు క్యూ కడుతున్నారు. పుష్పగుచ్చాలు అందజేసి.. పూలదండలు వేసి అభినందనలు తెలుపుతున్నారు.

అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

అందరికీ 20 వేలపైనే మెజారిటీ

బాపట్ల జిల్లాలో 6 స్థానాలనూ కైవసం చేసుకున్న టిడిపి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పడిన అనంతరం జరిగిన మొదటి ఎన్నికలో జిల్లాలోని ఆరు స్థానాల నుంచి పోటీ చేసిన తెలుగుదేశం అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించారు. అందరూ 20 వేలకు పైనే మెజారిటీ సాధించటం గమనార్హం. బాపట్ల పార్లమెంట్ ఏర్పడినప్పటి నుంచి గతంలో ఎన్నడూ లేని రీతిలో అన్ని స్థానాల నుంచి టిడిపి అభ్యర్థులు గెలుపొందడం విశేషం.

ఐదో విజయాన్ని సొంతం చేసుకున్న గొట్టిపాటి

అద్దంకి నుంచి పోటీ చేసిన గొట్టిపాటి రవికుమార్ 24,890 ఓట్ల మెజారిటీతో ఐదో విజయాన్ని సొంతం చేసుకుని వైసిపి నుంచి పోటీ చేసిన పాణెం హనిమిరెడ్డిని ఓడించారు. గొట్టిపాటికి ఇది ఐదో విజయం. 2004లో మార్టూరు అసెంబ్లీ స్థానం నుంచి మొదటిసారి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గొట్టిపాటి అక్కడ విజయం సాధించారు. ఆ తరువాత 2009లో అద్దంకి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2014లో వైసిపి తరపున, 2019, 2024లో టిడిపి తరపున వరుసగా పోటీ చేసి గెలుపొందారు. తన రాజకీయ జీవితంలో ఏ పార్టీ తరపున పోటీ చేసినా విజయాలు సాధించి జిల్లాలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ నేతగా గొట్టిపాటి ఉన్నారు.

పర్చూరు నుంచి దేశం పార్టీ నుంచి పోటీ చేసిన ఏలూరి సాంబశివరావు ఇక్కడి నుంచి 24,013 ఓట్ల మెజారిటీతో హాట్రిక్ విజయాన్ని సాధించారు. ఇక్కడ నుంచి వైసిపి తరపున పోటీ చేసిన యడం బాలాజీని ఓడించారు. రేపల్లె నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన అనగాని సత్యప్రసాద్ జిల్లాలో అందరు అభ్యర్థుల కన్నా అత్యధికంగా 39,947 ఓట్ల మెజారిటీతో హాట్రిక్ విజయాన్ని సాధించారు. వైసిపి తరపున పోటీ చేసిన ఈపూరి గణేష్‌ను ఓడించారు. వేమూరు నుంచి టిడిపి తరపున పోటీ చేసిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు 22,021 ఓట్ల మెజారిటీతో తన ఖాతాలో మూడో విజయాన్ని నమోదు చేసుకున్నారు. వైసిపి తరపున పోటీ చేసిన వరికూటి అశోక్‌బాబును ఓడించారు. బాపట్ల నుంచి మొదటి సారి దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వేగేశన నరేంద్రవర్మ మొదటి ప్రయత్నంలోనే 27,768 ఓట్ల మెజారిటీతో మాజీ శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతిని ఓడించారు. చీరాల నుంచి టిడిపి తరపున పోటీ చేసిన మద్దులూరి మాలకొండయ్య 20,984 ఓట్ల మెజారిటీతో గెలిచారు. వైసిపి తరపున పోటీ చేసిన కరణం వెంకటేష్‌ను ఓడించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అమంచి కృష్ణమోహన్‌కు 41,859 ఓట్లు రావడం గమనార్హం.